RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 23 అక్టోబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:120

# రెండేళ్లలో ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి

పనుల వేగవంతానికి వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ

రానున్న వందేళ్ల అవసరాలకు తగినట్లు వసతుల కల్పన

పనుల తీరుపై తరచూ క్షేత్ర స్థాయిలో తనిఖీ

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి





హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు.. ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం సూచించారు...హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిర్మాణాలపై 24%ఇ%7 ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని సీఎం సూచించారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు వికాస్‌రాజ్, క్రిస్టియానా జోంగ్తూ, ఇలంబర్తి, ముషారఫ్ అలీ ఫరూఖీ, హరిచందన తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న నవీన్ యాదవ్





**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి ) అక్టోబర్ 22** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహిమత్ నగర్ డివిజన్‌లోని కమాన్ గల్లీ, వీడియో గల్లీ ప్రాంతాల్లో జోరుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్ష యాదవ్ ..ప్రజలతో ఆత్మీయంగా కలిశారు..ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలుతెలుసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించి ప్రజల అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల ఆశలు నెరవేర్చగల నాయకుడు నవీన్ యాదవ్ అని తెలిపారు.. నవీన్ యాదవ్ చేతి గుర్తు పైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు..ప్రచారంలో స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోదండ రామ్ తో మహేష్ కుమార్ గౌడ్ భేటి



తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు కోదండ రామ్ తో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భేటి

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ మద్దతుపై చర్చ

టిపిసిసి చీఫ్ మాట్లాడుతూ

తెలంగాణ ఆవిర్భావంలో కోదండ రామ్ పాత్ర చరిత్రలో నిలిచిపోయేది

నిస్వార్థంగా నిజాయితీగా రాష్ట్ర సాధన కోసం కోదండ రామ్ కృషి చేశారు

పదేళ్ల బిఆర్ఎస్ పాలన ఎలా గాడి తప్పిందో ప్రజలకు తెల్సు

పదేళ్ల బిఆర్ఎస్ నిరంకుశ పాలన విముక్తి కోసం 2023 లో మేమెంత కలిసి పోరాడం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారి సహకారం మరచిపోం

ఉద్యోగ నియామక రూప కల్పనలో కోదండ రామ్ సలహాలు సూచనలు విలువైనవి

ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ప్రజా పాలన

జూబ్లీ హిల్స్ ఎన్నికలో మద్దతు కోరడమైంది

యువకుడైన నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి


సీపీఐ సీపీఎం ఏఐఎం పార్టీల మాదిరి టీజేఏసీ మద్దతు కోరడమైంది

కేంద్రమంత్రి స్థాయిలో ఉండి బండి సంజయ్ సంజయ్ ఏం మాట్లాడుతున్నారో అర్థమవుతుందా కేంద్రమంత్రికి స్థాయి వ్యక్తి నోటికొచ్చింది మాట్లాడటం విచారకరం

మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్ రాజేసి లబ్ధి పొందాలని బీజేపీ నేతల పన్నాగం

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది

మిత్ర పక్షాల విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామ్



**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )**

**బీఆర్ఎస్ లో చేరిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి తమ్ముడు గౌతమ్ యాదవ్**

పెద్ద శ్రీశైలం యాదవ్ కొడుకు గౌతం యాదవ్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షం లో బీఆర్ఎస్ లో చేరారు.

కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తలసాని సాయి యాదవ్ నగేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ మార్కెట్ యార్డులో, సంగారెడ్డి జిల్లా పౌరసరఫరాల సంస్థ ఈరోజు ఏర్పాటు చేసిన, వరి కొనుగోలు కేంద్రాన్ని, ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు, రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామన్నారు, ఈ సందర్భంగా ఆయన దళారులను నమ్మొద్దు అన్నారు, జిల్లాలో 216, వరి కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధరకు, కొనుగోలు చేస్తున్నామన్నారు, రాష్ట్ర ప్రభుత్వం సన్నాలను ప్రోత్సహించి, క్వింటాల్ కు 500, రూపాయల బోనస్ ను అందిస్తున్నామన్నారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24,గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు, వరి ధాన్యాన్ని (పిఏసిఎస్) (ఐకెపి ) (డీసీఎంఎస్ ) లతోపాటు రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ బి ఓ ) కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు ముందుకు వస్తే, వారికి అవకాశం కల్పించి, కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు, ఆందోల్ నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో చెరువు కుంటలు ఉన్నాయన్నారు 2005-06, లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి, సహకారంతో సింగూరు కాల్వ ఇవ్వడం వల్ల 40,వేల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు, నియోజకవర్గంలో వరి, పత్తి, పంటలకు ప్రసిద్ధిగా ఉందన్నారు, సాగునీరు నీటి వ్యవస్థకు, పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవో పాండు, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకుడు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, కలాలి రమేష్ గౌడ్, (పిఏసిఎస్) చైర్మన్ నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు




# రేవంత్ రెడ్డి ప్రకటనలు ఘనం.. ఆచరణ శూన్యం!

## గాలి మాటలతో ప్రజలను ఇంకెంత కాలం మోసం చేస్తవు రేవంతు రెడ్డి?

### -మాజీ మంత్రి హరీష్ రావు



ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య!

చిరు ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం మీకు చేతకాదా?

కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్ల వంటి చిరు ఉద్యోగులు వేతనాల కోసం ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు.

మరోవైపు పేద విద్యార్థుల కడుపు నింపే మధ్యాహ్న భోజన పథకం నిధులు సైతం ఏడాదిగా పెండింగ్‌లో పెట్టారు.

కెసిఆర్ గారు ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని నిలిపివేశారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా అమలు గాలికి వదిలేశారు.

విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న మీకు.. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?

ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పి, ఆచరణలో మాత్రం గాలికి వదిలేశారు.

మీ మాటల మాయాజాలంతో ఎంతకాలం ఉద్యోగులను మోసం చేస్తారు?

సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులైన బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని మానసికంగా వేధించడం అమానవీయం, అనైతికం!

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలు తరబడి ఎదురు చూస్తున్నామని చెబుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతున్నది.

మధ్యాహ్న భోజన పథకం సహా విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ప్రజాబలం

23 అక్టోబర్ 2025 గురువారం

# అమెరికాలో నో కింగ్స్ ఉద్యమం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనపై ఏడాది తిరగకుండానే అమెరికాన్లు తిరుగుబాటు షురూ చేశారు. 2025, జనవరి 20న ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు నుంచే సంచలన నిర్ణయాలు. అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ అందరిలో భయం సృష్టించారు. రోజురోజుకూ తన పరిధిని మించి నిర్ణయాలతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు నిత్యం భయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వ్యతిరేక శక్తులు పెరుగుతున్నాయి. తన నిర్ణయమే ఫైనల్ అన్నట్లు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇదే తరుణంలో ట్రంప్ వేధింపులతో విసిగిపోయిన అమెరికన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టారు. అక్టోబర్ 18న అమెరికా అంతటా, అలాగే మిత్ర దేశాల్లోనూ 'నో కింగ్స్' పేరుతో భారీ నిరసనలు జరిగాయి. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు.. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఉద్యమంగా నిరసనకారులు పేర్కొంటున్నారు. దాదాపు 2,700 నగరాల్లో ఆందోళనలు జరగడం అమెరికా అధ్యక్షుడిపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇందులో సుమారు 70 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి ప్రేరణ.. 2016లో ప్రారంభమైన 'ఇండివైజబుల్' అనే సంస్థ నుండి వచ్చింది, ఇది మొదట ట్రంప్ అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఇప్పుడు, వేలాది సంస్థలు కలిసి ఈ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, టీచర్స్ ఫెడరేషన్, మూవ్ ఆన్ వంటి సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి. తాజాగా ఉద్యమకారులు.. ఒక కొత్త సూత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కనీసం 3.5 శాతం ప్రజలు స్థిరంగా వీధుల్లోకి దిగితే ప్రభుత్వం మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది ఎరికా చెనోవెత్, మారియా స్టీఫెన్ వంటి రాజకీయ శాస్త్రవేత్తల పరిశోధన ఆధారంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ఉద్యమానికి శాస్త్రీయ చట్టబద్ధతను ఇచ్చినా, దానికీ పరిమితులు ఉన్నట్టు నిపుణులు కూడా సూచిస్తున్నారు. ప్రజలు, స్వతంత్ర సంస్థలు ట్రంప్‌పై అనేక ఆరోపణలు చేస్తున్నారు. పాలనా తీరుపై అభ్యంతరాలు చెబుతున్నారు. వలసదారుల నిర్బంధం, బహిష్కరణను వ్యతిరేకిస్తున్నారు. రాజ్యాంగ సంస్థలపై ఆధిపత్యం చెలాయించడాన్ని నిరసిస్తున్నారు. నేషనల్ గార్డ్స్‌ను నగరాలకు నియమించడాన్ని తప్పు పడుతున్నారు. ప్రజా ధనాన్ని తన సొంత అవసరాలకు వాడుకోవడంపై మండిపడుతున్నారు. కోర్టుల తీర్పులను లెక్కచేయకపోవడంపైనా జనాగ్రహం పెల్లుబిగుస్తోంది. పెట్టుబడిదారుల అనుకూల ఆర్థిక విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నట్లు అమెరికన్లు భావిస్తున్నారు. ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కుదేలవడంతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వినియోగదారులపై విపరీతమైన భారం పడుతోంఇక నిరసనలపై ట్రంప్ స్పందిస్తూ.. 'వాళ్లు నన్ను రాజు అంటున్నారు, కానీ నేను కాను' అని ట్రంప్ వ్యాఖ్యానించినప్పటికీ, ఆయన స్వయంగా షేర్ చేసిన ఏఐ వీడియో ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు దారితీసింది. ఆ వీడియోలో ఆయనను రాజుగా చూపిస్తూ నిరసనకారులపై దూషణ చేయడంపై జనం మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియో ద్వారా అధ్యక్షుడి భాషను కాకుండా, అహంకారంగా ప్రజలు భావిస్తున్నారు. ట్రంప్ పెట్టిన ప్రారంభ హెచ్చరిక రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై సైకాలజికల్ ప్రెజర్ సృష్టించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్‌కు అత్యాధునిక దాడి సామర్థ్యమున్న క్షిపణులు అందిస్తామని చెప్పడం ద్వారా అమెరికా మళ్లీ విధేయత చూపించే ప్రయత్నం చేసింది. అయితే ఆ ప్రకటన తర్వాత మాస్కో నుంచి తీవ్రమైన హెచ్చరికలు వచ్చాయి. "ఉక్రెయిన్కు క్షిపణులు ఇస్తే, రష్యా?అమెరికా సంబంధాలకు తిరిగిపోని నష్టం జరుగుతుంది" అని పుతిన్ స్పష్టంగా వార్నింగ్ ఇచ్చాడు. దెబ్బకు ట్రంప్ వెనక్కు తగ్గారు. ఓవల్ ఆఫీసులో ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ?కతో సమావేశమైతో మహాక్ క్షిపణుల అంశంపై మాట్లాడారు. జెలెన్స్కీ?క, "అవి లభిస్తే పుతిన్ శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకుంటాడు" అని అభిప్రాయపడ్డారని అమెరికా మీడియా పేర్కొంది. కానీ ట్రంప్ మాత్రం "ప్రస్తుత సమయంలో అమెరికా నిల్వలను తగ్గించలేను. నా ప్రాధాన్యం యుద్ధాన్ని ముగించడం" అని స్పష్టంగా చెప్పారని సమాచారం. ఈ అభిప్రాయం ఆయన కొత్త విధానంగా భావిస్తున్నారు. పుతిన్‌తో జరిగిన ఇటీవల భేటీ కూడా ఈ మార్పుకు కారణమని వాస్తవాలు సూచిస్తున్నాయి. ట్రంప్, రష్యా సహకారం లేకుండా ఉక్రెయిన్ శాంతి సాధ్యం కాదనే నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఆయుధాలు పంపడంపై కాకుండా శాంతి చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీని వెనుక మరో అంశం కూడా ఉంది. అమెరికా అంతర్గత రాజకీయ ఒత్తిడి. కాంగ్రెస్‌లో కొందరు సెనేటర్లు యుక్రెయిన్‌కు ఆయుధాలు పంపడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీంతో ట్రంప్ నిర్ణయానికి రాజకీయ మద్దతు కూడా లభిస్తోంది. ట్రంప్ పదే పదే మాట మార్చుతున్నారని విమర్శలు వస్తున్నా, ఆయనకు ఇది ఒక ప్రతిస్పందనాత్మక దౌత్యతంత్రం కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. హెచ్చరికల ద్వారా రష్యాను భయపెట్టే ప్రయత్నం చేస్తూ, చివర్లో వెనక్కు తగ్గడం ద్వారా శాంతి ఆదిపత్యం చూపే వ్యూహం అవుతుందేమో అన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే ఈ యూటర్న్ ఆయన విశ్వసనీయతకు దెబ్బతీస్తోంది. ప్రపంచ నేతగా సామరస్యానికి బదులు అయోమయం సృష్టిస్తున్నారనే విమర్శలు పెరుగుతున్నాయి. 'నో కింగ్స్' ఉద్యమం ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది.. వ్యక్తి పూజను వీడి.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు. ప్రస్తుతం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అమెరికా విభజన దశను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో ప్రజల నిరసన శక్తి తక్షణ ప్రభావం చూపకపోయినా, ఇది ట్రంప్ సామ్రాజ్యాన్ని కూల్చి ఒక చారిత్రాత్మక మలుపు కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

## సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు.



రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో ఆలస్యం చేయడం జరిగింది.

ఇప్పటికే సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో 14 వేల క్వింటాళ్ల మక్కలు దళారుల పాలయింది.

కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల మక్కల రైతులు మద్దతు ధర కంటే తక్కువకు 1600 రూపాయలకు దళారులకు అమ్ముకోవడం జరిగింది.

ప్రతి ఎకరాకు కేవలం 18 క్వింటాళ్ళు మాత్రమే కొంటామని ప్రభుత్వం కొత్త నిబంధన పెట్టడం దుర్మార్గం.

రైతు 25 నుంచి 30 క్వింటాళ్ల మక్కలు పండిస్తే 18 క్వింటాలు మాత్రమే ప్రభుత్వం కొంటా అంటే మిగతాది దళారుల పాలవుతుంది.

పండిన పంట అంతా కొంటాం. కొని బోనస్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి

ఎందుకు కోతలు పెడుతున్నారు.

ప్రతి గింజకు మద్దతు ధర ఇచ్చుకుంటా అని, ప్రతి పంటకు బోనసిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం జాడ లేదు. కొనుగోలు కేంద్రాలను కూడా అడగంగా అడగంగా అరిగోసపెట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వం.

మక్కలు కొనుగోలు మీద పెట్టిన నియంత్రణను ఎత్తివేయాలని, పండించిన మక్క పంటను పూర్తిగా కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

రుణమాఫీ చేస్తానని సగం చేసి సగం ఎగ్గొట్టిండ్రు.

రైతుబంధు ఇస్తా అని రెండు పంటలకు ఇచ్చి రెండు పంటలకు కోత పెట్టిండ్రు.

బోనస్ కూడా ఒక పంటకు ఇచ్చి ఒక పంటకు ఎగ్గొట్టింది కాంగ్రెస్ పార్టీ.

రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం అంతా ఆగం ఆగం. మిగిలిన రుణమాఫీని ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలి. అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

## మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల పై మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్



పాల్గొన్న గురుకుల సెక్రటరీ సైదులు , అడిషనల్ సెక్రెటరీలు , అర్సివో లు , ప్రిన్సిపల్ లు

ఇటీవల గురుకులాల్లో జరిగిన వరుస సంఘటనల పై ప్రభుత్వం సీరియస్ గా ఉంది.. ఎక్కడైనా పొరపాటు జరిగి నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తప్పవు...

పాఠశాల ప్రాంగణాల్లో బుష్ క్లియరెన్స్ చేసుకోవాలి..

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి..

అన్ని పాఠశాలలు, కళాశాలలు 100 శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

ప్రిన్సిపల్ లు ,ఫాకల్టీ లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..

ఆదివారాలు ఇతర సెలవు దినాల్లో విద్యార్థులకు మరింత భద్రత రక్షణ కు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చ ..

ప్రిన్సిపల్ లు స్వయంగా విధులు పర్యవేక్షించాలి

ప్రాంతీయ సమన్వయ అధికారులు పాఠశాలలు ,కళాశాలలు ఆకస్మిక తనిఖీలు చేయాలి..

విద్యార్థుల క్రమశిక్షణ పై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి.

నిర్దేశిత ఆహార మెనూ ను కచ్చితంగా అమలు చేయాలి..

విద్యార్థుల వాష్ రూమ్స్ క్రమం తప్పకుండా శుభ్రపరచాలి..

ప్రజా ప్రతి నిధులు విధిగా గురుకుల హాస్టల్ లు సందర్శించాలి..

పిల్లలను అనుమతి లేకుండా బయటకు పంపించడానికి లేదు..

నైట్ డ్యూటీ లో ఉన్న టీచర్ విధిగా అన్ని రూమ్ లు పరిశీలిస్తూ ఉండాలి..

స్టడీ హౌర్స్ లో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి..

విద్యార్థులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలు విధిగా నిర్వహించాలి..

విద్యార్థులకు నాణ్యమైన సురక్షితమైన తాగునీరు అందించాలి,విద్యార్థులకు సమయానికి వేడి భోజనం అందించాలి

వాష్ రూమ్ తలుపులు ,కిటికీ మెష్ లు సక్రమంగా ఉండేలా సంరక్షించాలి

పాఠశాల ప్రాంగణం క్రమం తప్పకూడా శుభ్రపరచాలి.. ఎలుకలు , పాములు వంటి ప్రాణుల నుండి ప్రమాదం కలుగకుండా పొదలు చెత్త తొలగించాలి

హెల్త్ సూపర్వైజర్లు విద్యార్థులలో దీర్ఘకాలిక వ్యాధులు గుర్తించి వెంటనే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలి..

# పట్టణ ప్రాంత పేదలకు శుభవార్త

### జి ప్లస్1 తరహాలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే అవకాశం

### మారనున్న మురికి వాడల రూపురేఖలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :- పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గ్రామీణ ప్రాంతాలలో శర వేగంగా సాగుతున్న నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల పై బుధవారం నాడు మంత్రిగారు సచివాలయం లోని తన కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ఇరుకు స్థలాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు పక్కా ఇంటి వసతిని కల్పించేలా ఇందిరమ్మ పథకాన్ని వర్తింప చేస్తున్నామని అన్నారు.

కనీసం 30 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జి ప్లస్ 1 తరహాలో ఇంటిని నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని వెల్లడించారు. గ్రౌండ్ ఫ్లోర్లో 200 చదరపు అడుగులు మొదటి అంతస్తులో మరో 200 చదరపు అడుగులు నిర్మించుకునేలా ఈ మేరకు జీవో ఎంస్ నె 69 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.

పట్టణ ప్రాంతాల్లో పేదలకు పక్కా ఇంటి వసతిని కల్పించాలన్న లక్ష్యంతో పాటు, స్థలాల కొరత ను దృష్టిలో ఉంచుకుని కొన్ని సడలింపులు ఇచ్చామని తెలిపారు.

పట్టణ ప్రాంతాల్లోని పేదలకు పక్కా ఇంటి వసతి కోసం కొద్ది కాలంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అధ్యయనం చేశామని తెలిపారు.

రాష్ట్రంలోని అనేక పట్టణాలు, నగరాల్లోని పేదలు సొంత ఇంటిని నిర్మించుకోడానికి తగిన స్థలం లేక , అరకొర వసతులతో తాత్కాలిక ఏర్పాట్లు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అటువంటి వారి కోసం ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

అనేక మంది 60 చదరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణంలోని రేకుల షెడ్లు, ఇతరత్రా తాత్కాలిక ఏర్పాట్లుతో జీవిస్తున్నారు. వీరికి ఆర్ సిసి స్లాబుతో పక్కా ఇంటిని నిర్మించాలంటే తగిన స్థలం అందుబాటులో లేదు. ఈ సమస్యను అధిగమించడానికి పట్టణ ప్రాంతాల్లో జి ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతినిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అందచేస్తున్న రూ .5 లక్షల ఆర్థిక సహాయాన్ని దశల వారీగా నిర్మాణపు పనుల స్థాయిని బట్టి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.

పట్టణ ప్రాంతాల్లో ఇంటి నిర్మాణం ఎలా ఉండాలంటే....

జి౦1 విధానంలో పట్టణ ప్రాంతాల్లోని లబ్ధిదారులు 96 చదరపు అడుగుల విస్తీర్ణంలో , 70 అడుగుల విస్తీర్ణంలో వేర్వేరుగా రెండు గదులతోపాటు, కనీసం 35.5 చదరపు అడుగుల్లో వంటగదిని నిర్మించుకోవాలి, ప్రతి ఇంటికి ప్రత్యేకంగా టాయిలెట్, బాత్ రూంలు తప్పనిసరిగా ఉండాలని,

ఈ ఇంటి నిర్మాణం ఆర్ సిసి స్లాబ్ తో ఉండాలని, ఇందుకు సంబంధించిన స్ట్రక్చరల్ డిజైన్లకు డిఇఇ (హౌసింగ్)అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.

నాలుగు దశల్లో రూ.5 లక్షలు చెల్లింపు...

మొదటి అంతస్తు %-% రూఫ్ లెవల్ వరకు నిర్మాణం అయితే రూ. 1 లక్ష , అటు తరువాత గ్రౌండ్ ఫ్లోర్ %-% రూఫ్ వేసిన తరువాత రూ.1 లక్ష, ఆపైన ఫస్ట్ ఫ్లోర్ లో కాలమ్స్, స్లాబ్, గోడల నిర్మాణాలు పూర్తి అయిన పిదప రూ.2 లక్షలను, ఇంటి నిర్మాణపు పూర్తి అయిన తరువాత మరో లక్ష రూపాయలను విడుదల చేస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక ఎత్తు అయితే, పట్టణ ప్రాంతాల్లో మరో ఎత్తు అని, ఇది ప్రభుత్వానికి ఒక సవాల్ అని దీనిని దృష్టిలో ఉంచుకుని, పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

## జూబ్లీ హిల్స్ లో మంత్రి సీతక్క ప్రచారం

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ ఫేజ్ -1 ఇంటింటీ ప్రచారం లో మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు నిరంతరం కృషి చేస్తుందని.. ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ చేతి గుర్తుపైన ఓటు వేసి నవీన్ యాదవ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ కు మూడు సార్లు అవకాశం ఇచ్చిన అభివృద్ధి జరగ లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నా కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదు. జూబ్లీహిల్స్ లో కనీస సదుపాయాలు కరువయ్యాయి. అందుకే జూబ్లీహిల్స్ నియోజవర్గం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ గెలవాలని అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్ది నవీన్ యాదవ్ ఎక్కడ కష్టం వచ్చినా వాలిపోతాడు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ కు పట్టం కట్టండి. ఇప్పటికే రూ.150 కోట్ల పనులు మంజూరయ్యాయి. పేదల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, ఉచిత బస్సు రవాణ, లక్షల సంఖ్యలో రేషన్ కార్డులు పంపిణి చేశాం. పేదల కడుపు నింపేందుకు సన్నబియ్యం ఇస్తున్నాం. 4.5 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నాం. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్ ను గెలిపించుకోవడం చాలా అవసరమని అన్నారు.

# పెట్టుబడి వేటలో లోకేష్

విశాఖపట్టణం అక్టోబరు 22, ఏపీ ప్రభుత్వం దూకుడు పెంచింది. పెట్టుబడుల వేటలో పడింది. ఒకవైపు మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. సీఎం చంద్రబాబు నవంబర్ మొదటి వారంలో లండన్ పర్యటనకు వెళ్ళనున్నారు. అయితే తాజాగా ఈరోజు గల్ఫ్ దేశాల పర్యటనకు బయలుదేరనున్నారు చంద్రబాబు. దుబాయ్, అబుదాబి, యూఏఈ లో పర్యటించనున్నారు. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. పారిశ్రామికవేత్తల కోసం ఆయన పర్యటన కొనసాగునుంది. స్వయంగా ఆదేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలతో రోడ్ షో నిర్వహించనున్నారు. పెట్టుబడులను ఆహ్వానించనున్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వారికి వివరించనున్నారు.

ప్రధానంగా ఏపీలో రియల్ ఎస్టేట్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్, రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. వివిధ దేశాల నుంచి పెట్టుబడుదారులను ఆకర్షించి.. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని భావిస్తున్నారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి వెళ్ళనున్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులను సైతం తీసుకెళ్లనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వీరంతా వివరించనున్నారువచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం వారితో కీలక ఒప్పందాలు చేసుకునే పరిస్థితి ఉంది. అందుకే ఇప్పుడు భారీగా పెట్టుబడులు వచ్చే వీలుగా సీఎం చంద్రబాబు గల్ఫ్ పర్యటనకు వెళ్తున్నారు. అక్కడ ఉండే ఎన్నారై, ప్రవాసాంధ్రులను సైతం కలవనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టించే వీలుగా వారిని ఒప్పించనున్నారు. మరోవైపు నవంబర్ రెండు నుంచి ఐదు వరకు లండన్ పర్యటనకు వెళ్తున్నారు చంద్రబాబు. అది కూడా పెట్టుబడుల సాధనే లక్ష్యంగా కొనసాగనుంది. ఏపీ అభివృద్ధికి పరిశ్రమల రాక అనేది కీలకం అని భావిస్తున్న కూటమి ప్రభుత్వం.. విశాఖ పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలో సీఎం చంద్రబాబు సింగపూర్, దావోస్ లలో పర్యటించి పెట్టుబడుదారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా, సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల పర్యటన ఒకే సమయంలో జరుగుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తాయని మాత్రం ఒక అంచనా ఉంది.

# అలజడి రేపుతున్న కొలికపూడి

విజయవాడ అక్టోబరు 22, టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి అలజడి రేపారు. తిరువూరులో ఆయన మాట్లాడుతూ ఎంపీ కేశినేని చిన్నిపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. మరోవైపు కొలికపూడిపై టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. ప్రశాంతంగా ఉన్న తిరువూరులో కావాలనే కలకలం రేపుతున్నారని మండిపడుతున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని టార్గెట్ చేస్తూ కొలికపూడి తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ పదవులు అమ్ముకుంటూ అవినీతి పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో పార్టీ పదవులు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో లీడర్ల తిరిగే వాళ్లని ఇప్పుడు ఎంపీ కార్యాలయంలోనే కూర్చొని పదవులు డబ్బులు ఇచ్చే వాళ్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రేషన్ మాఫియా, ఇసుకు మాఫియా నడుపుతూ పార్టీ పదవులు అమ్ముకుంటున్నారని అన్నారు. ఎంపీ కార్యాలయంలోని మూల్పూరి కిశోర్ చేస్తున్న దందాతో పార్టీ నేతలకు అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కార్యాలయం కేంద్రంగా సాగుతున్న దందాను అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు కొలికపూడి. ఈ నెల 24న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. తిరువురులో జరుగుతున్న పరిణామాలు వివరిద్దామని కార్యకర్తలకు సూచించారు. అయితే ఎంపీపై కొలికపూడి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. దీంతో కొలికపూడిపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో రాజకీయ అలజడి రేపుతున్నారని ఆగ్రహంతో ఉన్నారు. కొలికపూడి మద్యం దుకాణాల నుంచి నెల నెల వసూళ్లు చేస్తున్నారని, మట్టి మాఫీయను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల బదిలీల కోసం కూడా కొలికపూడి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా కొలికపూడి ఏదో రకంగా వార్తాల్లో ఉంటూ వస్తున్నారు.

పార్టీలో తిరుగుబాటు చేస్తూ, ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ ఇప్పటికే అధిష్ఠానం వద్ద పలుమార్పులు క్లాస్‌లు కూడా తీసుకున్నారు. ఇప్పుడు మరో కొత్త వివాదంతో మరోసారి సంచలనంగా మారుతున్నారు.

పలు మార్లు చంద్రబాబు, ఇతర నేతలు పిలిచి ఆయనకు హితబోధ చేశారు. కానీ ఆయనలో మార్పు కనిపించలేదు.

# నారాయణ... నారాయణ

నెల్లూరు, అక్టోబరు 22, ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్ టాపిక్ గానే ఉంటుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ చేసినట్లుగా భావిస్తున్న 'జీరో' వ్యాఖ్యలు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తన సీటును త్యాగం చేసిన వర్మకు, జనసైనికులు, కొందరు కూటమి నాయకుల నుంచి ఇప్పటికే అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి నారాయణ వ్యాఖ్యలతో పిఠాపురం టీడీపీలో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరింది. పిఠాపురం టీడీపీలో వర్మ బలమైన నేతగా గుర్తింపు పొందారు. గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రికార్డు ఆయనకుంది. 2024 ఎన్నికల్లో కూటమి ఒప్పందంలో భాగంగా ఈ సీటు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ పదవి హామీతో వర్మ తన సీటును త్యాగం చేశారు. పవన్ కల్యాణ్ విజయం కోసం ఆయన, ఆయన అనుచరులు క్రియాశీలకంగా పనిచేశారు. అయితే, ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య సమన్వయం లోపించింది. ముఖ్యంగా వర్మకు, ఆయన అనుచరులకు జనసైనికుల నుంచి సరైన గౌరవం దక్కలేదనే ఆరోపణలు వచ్చాయి. జనసేన నేత, పవన్ సోదరుడు నాగబాబు వంటి నాయకులు సైతం పరోక్షంగా వర్మను ఉద్దేశించి సెటైర్లు వేయడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. అధిష్ఠానం ఆదేశాలకు కట్టుబడి వర్మ మౌనం వహించినప్పటికీ, ఆయన వర్గీయుల్లో అసహనం పెరిగింది., మంత్రి నారాయణ కొందరితో మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఆడియోలో, పిఠాపురంలో కూటమిలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి ప్రస్తావిస్తూ? "వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత, మన పార్టీ నేత (వర్మ)తో వాళ్లకు (జనసైనికులకు) ఘర్షణ జరుగుతోంది. గత మూడు నాలుగు నెలల నుంచి అతన్ని (వర్మను) జీరో చేశాం" అన్నట్టుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వర్మకు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తాను చంద్రబాబు, లోకేశ్‌ల ఆదేశాల మేరకే మౌనంగా ఉన్నానని, పార్టీ బలోపేతం కోసమే ఎటువంటి విమర్శలకూ సమాధానం చెప్పడం లేదని వర్మ స్పష్టం చేశారు. "ఎవడో కర్మ అంటే నాకేంటి, ఎవడో గడ్డిపరక అంటే నాకేంటి. వర్మ అంటే ఏమిటో పిఠాపురం ప్రజానీకానికి తెలుసు" అంటూ మంత్రి నారాయణపై పరోక్షంగా సెటైర్లు వేశారు. తాను టీడీపీలో పిల్లర్ లాంటి వాడినని కూడా స్పష్టం చేశారు. వివాదం పెద్దదై, కూటమిలో ప్రకంపనలు సృష్టించడంతో మంత్రి నారాయణ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన మాటలను వక్రీకరించారని, తాను పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య ఉన్న విభేదాలను 'జీరో' చేశామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చుకున్నారు. సోషల్ మీడియాలో కట్ అండ్ పేస్ట్ చేసి ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారాయణను వర్మ కలిసి చర్చించారు. ఈ భేటీ తర్వాత వర్మ మాట్లాడుతూ.. మంత్రి నారాయణపై వస్తున్న వార్తలు అసత్య ప్రచారాలని కొట్టిపారేశారు. పేటీఎం బ్యాచ్ చేసే అసత్య ప్రచారాలను నేను పట్టించుకోనని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన సమన్వయంతోనే పనిచేస్తున్నాయని, మంత్రి నారాయణ కాకినాడ జిల్లాలో వారధిగా పనిచేస్తున్నారని వర్మ ప్రకటించడం గమనార్హం. మొత్తంగా, మంత్రి నారాయణ వ్యాఖ్యలు కూటమిలోని వర్గపోరును ముఖ్యంగా టీడీపీ పరిస్థితిని మరోసారి బట్టబయలు చేశాయి. వర్మ త్యాగాన్ని కొందరు నాయకులు తేలికగా తీసుకుంటున్నారనే భావన టీడీపీ శ్రేణుల్లో బలపడింది. హైకమాండ్ జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, వర్మ విషయంలో అధిష్ఠానం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి, ఆయనకు దక్కాల్సిన గౌరవం లభించకపోతే పిఠాపురం టీడీపీలో అసంతృప్తి రాజుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిణామాలు కూటమి సమన్వయానికి సవాల్‌గా నిలుస్తున్నాయి.

# ఇంటర్ లో తగ్గిన పాస్ మార్కులుc

విజయవాడ అక్టోబరు 22, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసాకి కాస్త ముందుగానే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చ ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు గడువు అక్టోబర్ 22వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత రూ.1,000 ఆలస్య రుసుముతో అక్టోబర్ 30 వరకు ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల తెలపింది. థియరీ పేపర్లకు రూ.600, ప్రాక్టికల్స్‌కు రూ.275, బ్రిడ్జికోర్సు సబ్జెక్టుకు రూ.165 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అయితే 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థుల పాస్ పర్సంటేజీ, పాస్ మార్కుల విధానంలోనూ కీలక మార్పులు రానున్నాయి. ఈ మేరకు తాజాగా ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇంటర్ జాగ్రఫీ పేపర్ మార్కుల విధానంలో గతంలో మాదిరి 35 శాతం మార్కులు రావల్సిన అవసరం లేదు. ఇకపై కనీసం 30 మార్కులు వచ్చినా ఉత్తీర్ణత పొందినట్లుగానే పరిగణిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఫస్ట్ ఇయర్ రెగ్యులర్ విద్యార్థులకు జాగ్రఫీ ప్రశ్నపత్రం 75 మార్కులకు ఉంటుంది. దీన్ని 85 మార్కులకు చేశారు. కొత్త మార్పులతో జాగ్రఫీని ఎలెక్టివ్ (ఛాయిస్) సబ్జెక్టుగా పరిగణిస్తారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రంతో సమానంగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అంటే జాగ్రఫీ ప్రాక్టికల్ పరీక్షలను 50 మార్కులకు బదులు 30 మార్కులకు నిర్వహిస్తారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలో కనీసం 35 శాతం అంటే 11 మార్కులు రావాల్సి ఉంటుంది. దీన్ని 30%కి తగ్గించడంతో 9 మార్కులు వస్తే ఉత్తీర్ణత పొందినట్లుగా పరిగణిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో రెగ్యులర్ అభ్యర్థులుగా ప్రవేశం పొందిన ఇంటర్ విద్యార్థులకు మాత్రమే ఇది వర్తిస్తుం

# మూడేళ్ల ముందు నుంచే ప్రచారం

విజయవాడ, అక్టోబరు 22, ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు. ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు. ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు. కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాండ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే..ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. రేపే నోటిఫికేషన్. పది రోజుల్లో ఎలక్షన్స్. ఈ ఎన్నికలు చాలా కీలకం అన్నట్లుగా ఉంది ఏపీ రాజకీయం. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పొలిటికల్ స్టెప్పులు ఆసక్తికరంగా మారాయి. కూటమిగా అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిందో లేదో..అప్పుడే రాబోయే ఎన్నికల కసరత్తును స్పీడప్ చేశారు. ఏపీలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు 2029 మేలో జరుగుతాయి. అప్పటివరకు పాలన చూసుకుంటూ నెట్టుకురావొచ్చు. కానీ నాలుగోసారి సీఎంగా బాబు ప్రమాణం చేసిన మరుసటి రోజు నుంచే..రేపటి కోసం ఫ్యూచర్ ప్లాన్ నడుస్తూనే ఉంది. రేపే ఎన్నికలు ఉన్నాయా అన్నట్లుగా..కార్యక్రమాలు..కూటమి ప్రభుత్వ పాలన..సంక్షేమ పథకాలు..ఇలా అన్నీ బ్యాలెన్స్ చేస్తున్నారు. ఎక్కడికెళ్లినా కూటమికి వెన్నుదన్నుగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు. మళ్లీ వైసీపీ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఉదాహరణలతో మరీ చెబుతున్నారు. ఏ పథకం అయినా కార్యక్రమం అయినా జనం మధ్యనే చేస్తున్నారు. ఇక ఇప్పటికే సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసింది కూటమి. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సీఎం చంద్రబాబే గ్రౌండ్‌లోకి దిగేందుకు రెడీ అవుతున్నారు. నవంబర్ నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తాను అని బాబు ప్రకటించేశారు. ప్రజల దగ్గరికే వెళ్లి పథకాల అమలుపై ఆరా తీయాలని..అలా అయితే ఏవైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అప్పటి దాకా ప్రజల మధ్యనే ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారట. పబ్లిక్ పల్స్‌ను పట్టుకోవడంలో చంద్రబాబు మార్క్ వేరే. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ. పైగా గ్రౌండ్ లెవల్‌లో ఏం జరుగుతుందో..జనం ఒపీనియన్ ఏంటో ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకుని స్టడీ చేయడం బాబుకు ముందు నుంచి అలవాటుగా ఉందట. ఎప్పటికప్పుడు సర్వేలు కూడా చేయించుకుంటూనే ఉన్నారు. వీటన్నింటికీ మించి ఫస్ట్ రిపోర్టులాగా..క్షేత్రస్థాయిలో పర్యటిస్తే..జనాల ఒపీనియన్ తెలుసుకోవచ్చని అనుకుంటున్నారట. ఇక 2029 ఎన్నికల్లో కూడా మొన్నటి లాగే..అద్భుతమైన విజయం సాధించాలంటే ఏమి చేయాలనేదానిపై గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. విపక్షం ఇంకా ఫీల్డ్‌లోకి దిగకముందే ఓ అడుగు ముందుకేసి పబ్లిక్‌కు దగ్గర కావొచ్చని ప్లాన్ వేస్తున్నారట చంద్రబాబు. అటు వైసీపీ కూడా ఇన్ హౌజ్ మీటింగ్‌లో బిజీగా ఉంది. ఘోర పరాజయం..నేతల జంపింగ్‌లు..లీడర్ల అరెస్టులు..ఆ తర్వాత లిక్కర్ స్కామ్ కేసు..ఇలా వరుస ఇష్యూలతో స్ట్రగుల్స్ ఫేస్ చేసిన వైసీపీకి..ఈ మధ్యే ప్రభుత్వాన్ని కార్నర్ చేసేందుకు రెండు పెద్ద ఇష్యూస్ తగిలాయి. నకిలీ మద్యం వ్యవహారం.. మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై..స్ట్రాంగ్ వాయిస్ వినిపించి.. ప్రొటెస్ట్‌లు, విమర్శలు..అలిగేషన్స్‌తో..కూటమి సర్కార్‌పై కాస్త గట్టిగానే వాయిస్ రేజ్ చేసి జనం దృష్టిని ఆకట్టుకోలిగింది. ఇలా ఎప్పటికప్పుడు ఇష్యూ బేస్డ్‌గా జనంలోకి వెళ్తూ..ఎన్నికల వ్యూహ రచనలో కూడా జగన్ బిజీగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. మిర్చి, మామిడి రైతుల పక్షాన జగన్ పర్యటనలు చేసి చర్చకు తెరలేపారు. లేటెస్ట్‌గా మెడికల్ కాలేజీ అంశాన్ని వైసీపీ చాలా బలంగా జనాల్లోకి తీసుకెళ్లింది. వైసీపీ నేతల మెడికల్ కాలేజీల టూర్లతో పాటు..మాజీ సీఎం జగన్ నర్సీపట్నంలో పర్యటించిన మెడికల్ కాలేజీ పీపీపీ విధానంపై కూటమి సర్కార్ తీరును తప్పుబట్టారు. ఇక జిల్లాల పర్యటన చేస్తానని గతంలోనే ప్రకటించిన ఫ్యాన్ పార్టీ అధినేత..ముందుగా నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ లీడర్, క్యాడర్‌కు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మరోసారి రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా జగన్ ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. అది ఎప్పుడు ఉంటుందో ఇప్పటికి క్లారిటీ లేదు. అయితే జిల్లాల టూర్ లేక పాదయాత్రకు సంబంధించి త్వరలో షెడ్యూల్ ఇచ్చి వైసీపీ కూడా ప్రజాక్షేత్రంలోకి దిగబోతోందట. అయితే ఫ్యాన్ పార్టీ ఇప్పటి నుంచే పబ్లిక్‌లోకి వెళ్లడమనేది అపోజిషన్ పార్టీగా వాళ్లకు తప్పదు. కానీ అధికారంలో ఉన్న కూటమి ఇప్పుడే అలర్ట్ అవడం.. క్షేత్రస్థాయి పర్యటనకు సీఎం చంద్రబాబు రెడీ అవుతుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొత్తానికి ప్రభుత్వం మారి రెండేళ్లు కాకముందే ఏపీలో రాజకీయం రంజుగా మారేలా కనిపిస్తోంది.

# చెత్తతో కరెంట్ తయారీ

తిరుపతి, అక్టోబరు 22, తిరుపతిలో చెత్తతో కరెంటు తయారు చేసే ప్లాంట్ మళ్ళీ మొదలైంది! 2016లో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముందుకు తెచ్చింది. 33 ఎకరాల్లో 12 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో కసరత్తు చేస్తున్నారు. చెత్తను వేరు చేసి, మండించి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీనితో తిరుపతి చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు మొదలయ్యాయి. 2016లో రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ పెట్టాలని అనుకున్నారు. అప్పట్లో జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కూడా జరిగింది. కానీ స్థలం దొరక్క ఆగిపోయింది.. దీంతో ఆ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును మళ్లీ ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జులైలో ఆదేశాలు ఇచ్చింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయంలో ఆలస్యం చేయొద్దని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్ వస్తే తిరుపతిలో చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ ప్లాంట్‌లో, ముందుగా చెత్త బరువును తూకం వేస్తారు. ఆ తర్వాత, అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వంటి వాటిని వేరు చేస్తారు. మండేందుకు అనువైన చెత్తను ఒక నిల్వ కేంద్రంలో (స్టోరేజ్ పిట్) నింపుతారు. ఈ నిల్వ కేంద్రంలో ఏడు వేర్వేరు భాగాలు ఉంటాయి. ప్రతి రోజు ఒక భాగంలో చెత్తను నిల్వ చేయడం ద్వారా, దానిలోని తడి శాతాన్ని తగ్గిస్తారు . ఎనిమిదో రోజున, ఆటోమెటిక్ క్రేన్ల సహాయంతో స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను బాయిలర్‌లోకి పంపుతారు. బాయిలర్‌లో చెత్తను మండించడం వల్ల అందులోని నీరు ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్తును బాయిలర్ పక్కనే ఉన్న స్విచ్ యార్డుకు పంపిస్తారు. అక్కడి నుంచి, ఈ విద్యుత్తును ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. ఈ విధంగా, వ్యర్థాలను ఉపయోగకరమైన విద్యుత్తుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. చెత్తను వేరు చేయడం, నిల్వ చేయడం, ఆపై మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. చెత్తను బాయిలర్‌లో కాల్చినప్పుడు, వెలువడే వాయువులను ఫ్లూగ్యాస్ క్లీనింగ్ పద్ధతిలో శుద్ధి చేస్తారు. ఈ ప్రక్రియలో స్లాక్డ్ లైమ్, యాక్టివేటెడ్ కార్బన్ వంటివి వాడతారు. శుద్ధి చేసిన వాయువులను 65 మీటర్ల ఎత్తులో ఉన్న పొగగొట్టం ద్వారా బయటకు వదులుతారు. చెత్తను కాల్చగా 14 శాతం ఫ్లైయాష్ మిగులుతుంది. ఈ ఫ్లైయాష్‌తో రోజుకు 7500 ఇటుకలు తయారు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణతో పాటు, ఇటుకల తయారీకి అవసరమైన ముడిసరుకు కూడా లభిస్తుంది. కర్నూలు సభలో ఆసక్తికర సన్నివేశాలుతిరుపతి, చంద్రగిరి పరిసరాల్లో 12 మెగావాట్లతో ఈ పవర్ ప్లాంట్ ప్లాన్ చేస్తున్నారు. రోజుకు 600 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు అవసరం అవుతాయి. తిరుపతి నగరంలో పోగయ్యే చెత్త 227 మెట్రిక్ టన్నులు ఉంటుంది. ప్లాంటుకు రోజుకు 90 మెట్రిక్ టన్నుల చెత్త తరలిస్తారు.. మిగతాది తిరుపతి పరిసరాల నుంచి సేకరిస్తారు. ప్లాంటుకు రోజుకు 500 కేఎల్‌డీ నీళ్లు అవసరం అవుతాయి అంటున్నారు. మొత్తం మీద పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి.

# నక్వీకి వార్నింగ్.

ముంబై, అక్టోబరు 22, (న్యూస్ పల్స్) పాకిస్తాన్ దేశమే కాదు.. అక్కడి పాలకులు కూడా దుర్మార్గులే. ఇది అనేక సందర్భాల్లో నిరూపితమైంది. ఇప్పుడు కూడా నిరూపితం అవుతోంది. చివరికి క్రికెట్ జట్టును పర్యవేక్షించే వ్యక్తులు కూడా దుర్మార్గంగానే వ్యవహరిస్తున్నారు. భారత్ మీద విషాన్ని కక్కుతున్నారు. ప్లేయర్లు మాత్రమే కాదు.. బోర్డును పర్యవేక్షించేవారు కూడా ఇలా వ్యవహరించడం పట్ల యావత్ క్రికెట్ ప్రపంచం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇటీవల ఆసియా కప్ జరిగింది. ఇందులో టీమిండియా ఫైనల్ మ్యాచ్లో పాకిస్తాన్ జట్టుపై అద్భుతమైన విజయం సాధించింది. ట్రోఫీ అందుకునే విషయంలో టీమిండియా నిరసన వ్యక్తం చేసింది. పహల్గాం దాడి, సరిహద్దు వద్ద ఉద్రిక్తతలు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని టీమిండియా ఎసిసి చీఫ్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోసిన్ నక్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకోవడానికి ఆసక్తిని ప్రదర్శించలేదు. టీమిండియా ప్లేయర్ల నిరసన నేపథ్యంలో ఎసిసి చీఫ్ ఆసియా కప్, మెడల్స్ తన వెంట తీసుకొని పోయారు. నక్వీ వ్యవహరిస్తున్న తీరు పట్ల భారత క్రికెట్ మేనేజ్మెంట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆసియా కప్ ఫైనల్ జరిగిన రెండు రోజుల తర్వాత ఎసిసి ఎజిఎం సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు ఎసిసి చీఫ్ కు గట్టి హెచ్చరికలు పంపించింది. ట్రోఫీ సరైన విధానాల్లో పంపించాలని.. లేకపోతే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. కాదు అధికారిక ఈమెయిల్ ద్వారా కూడా సందేశం పంపించింది. అయితే ఇప్పటివరకు ఏసీసీ చీఫ్ నుంచి ఎటువంటి ప్రత్యుత్తరం రాలేదు. దీంతో ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలికి తెలియజేస్తామని ఇప్పటికే భారత క్రికెట్ యాజమాన్యం ప్రకటించింది. ట్రోఫీని తమ వద్దకు ఎలా రప్పించుకోవాలో తెలుసని.. ఎందుకు దశలవారీగా ముందుకు సాగుతామని భారత క్రికెట్ యాజమాన్య ప్రకటించింది.. అయితే ఎసిసి కార్యాలయంలో భారత జట్టుకు ట్రోఫీ అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని నక్వీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎసిసి చీఫ్ గా మాత్రమే కాకుండా, నక్వీ పాకిస్తాన్ మంత్రిగా కూడా ఉన్నారు. దీంతో అతని చేతుల మీదుగా ఎట్టి పరిస్థితుల్లో ట్రోఫీని తీసుకునే పరిస్థితి లేదని బీసీసీ స్పష్టం చేసింది. అయితే అంతర్జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం ఆసియా కప్ దుబాయ్ లోని ఏసీసీ కార్యాలయంలోనే ఉందని తెలుస్తోంది. అయితే ఆ ట్రోఫీని తన అనుమతి లేకుండా బయటికి తరలించకూడదని.. ఇతరులకు అప్పగించకూడదని నక్వీ ఆదేశాలు జారీ చేయడం విశేషం.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

న్యూఢిల్లీ యూపీలోని మథుర సమీపంలో మంగళవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఢిల్లీ-ఆగ్రా రైలు మార్గంలోని చౌముహన్ ప్రాంతంలో, బొగ్గుతో వెళ్తున్న ఒక గూడ్స్ రైలుకు చెందిన 2 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటన కారణంగా ఢిల్లీ-ఆగ్రా, ఢిల్లీ-ముంబై వంటి ప్రధాన రైలు మార్గాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు

# 300 ఇళ్లు...

# 350 సర్కార్ కొలువులు

కడప అక్టోబరు 22, కడపలోని పెద్ద తండా గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. 300 ఇళ్లున్న ఈ మారుమూల తండాలో.. ఒక్కరు ఇద్దరూ కాదు.. ఏకంగా 350 మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కనీస సౌకర్యాలు లేని ప్రాంతం నుంచి వచ్చిన ఈ తండా వాసులు విద్య విలువను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారు. పేదరికాన్ని జయించి, బాగా చదువుకుని ప్రభుత్వ కొలువులు సాధించారు. ఇళ్ల కన్నా.. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగస్తులు ఉండటం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. కొన్నాళ్ల క్రితం వరకు కూడా ఊరికో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలా గొప్పగా భావించేవారు. అయితే ఇప్పుడు చాలా మంది యువత ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా కష్టపడుతున్నారు. కనుక ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే గ్రామం మాత్రం వీటన్నింటికి భిన్నం. ఇక్కడ మొత్తం ఇళ్ల సంఖ్య 300 అయితే ఉద్యోగాలు చేసే వారి సంఖ్య.. 350. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులే అధికం. అవును మీరు విన్నది నిజమే. ఇక్కడి చాలా ఇళ్లలో తప్పనిసరిగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. కొన్ని ఇండ్లలో ఇద్దరు, ముగ్గురు కూడా ఉన్నారు. మరి ఇంత మంది ప్రభుత్వ కొలువులు సాధించారంటే ఇదేదో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం, పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతం అనుకుంటే పొరపాటే.ఇదొక మారుమూల తండా. కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉంది ఈ తండా. ఇక్కడ నుంచి కాలేజీకి వెళ్లాలంటే.. 50 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇంటికి దగ్గర్లోనే బడి ఉన్నా.. చదువుకోమంటే బద్దకించే వారు ఎందరో ఉన్నారు. కానీ ఈ తండా వాసులు మాత్రం అలా కాదు. వారికి చదువు విలువ తెలుసు. అందుకే గ్రామంలోని చాలా మంది బాగా చదువుకుని ప్రభుత్వ కొలువు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. మరి ఇంతకు ఈ తండా ఎక్కడ ఉంది అంటే.... కంభంవారిపల్లి మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ పరిధిలో ఉంది పెద్ద తండా. ఇది చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శరంగా నిలుస్తుంది. సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. వైద్యం, విద్య తండా వాసులకు అందని ద్రాక్ష. అలాంటి గ్రామం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. ఊళ్లో ఇక్కడ సుమారు 300 గడపలు ఉంటే.. ఉద్యోగులు సుమారు 350 మంది ఉన్నారు. అటవీ ప్రాంతం కావడంతో ఈ గ్రామస్తుల పుర్వీకులు.. కట్టెలు కొట్టి, అడవిని నమ్ముకొని జీవనం సాగించేవారుఅయితే తమలానే తమ పిల్లలు కష్టపడకూడదని భావించిన వారు.. పిల్లలను బాగా చదివించారు. పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్నిఅర్థం చేసుకుని.. బాగా చదివారు. ఎక్కువ మంది పట్టణ ప్రాంతాల్లోని వసతి గృహాల్లో ఉంటూనే చదివి, ఉన్నత స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం గ్రామంలో టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, పోలీసులు, బ్యాంకు మేనేజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, టీటీడీ ఉద్యోగులు, వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నారు. వీరంతా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే కావడం విశేషం. పేదరికానికి భయపడకుండా బాగా చదవి.. మంచి ఉద్యోగం సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఎంపీగానే రాఘవరెడ్డి పోటీ...

ఒంగోలు, అక్టోబరు 22, ఊహించిందే జరిగింది. ఒంగోలు ప్రజలకు అంతో క్లారిటీ ఉంది. ఆయన కూడా అదును చూసి ప్రకటన చేశారు. బర్త్ డే సందర్భంగా..సంచలన స్టేట్‌మెంట్ ఇచ్చారు ఒంగోలు టీడీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని అంటూనే..తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చేస్తారని తెలిపారు. చంద్రబాబు ఆదేశాల ప్రకారమే గత ఎన్నికల్లో తాను పోటీ చేశానని చెప్పుకొచ్చారు.మాగుంట కుటుంబ రాజకీయ వారసుడిగా రాఘవరెడ్డిని రంగంలోకి దింపాలని శ్రీనివాసులు రెడ్డి ఎప్పటి నుంచో ఆరాటపడుతున్నారు.

వయస్సు మీద పడుతుండటంతో తన కుటుంబ వారసుడిని రంగంలోకి దింపేందుకు ఇదే కరెక్ట్ సమయమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లోనే టీడీపీ నుండి తన కుమారుడిని ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపేందుకు శతవిధాలా ప్రయత్నించారు ఎంపీ మాగుంట. మొన్నటి సారి ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి, గిద్దలూరు లేదా దర్శి అసెంబ్లీ నుంచి మాగుంట కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. కానీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు రాఘవరెడ్డి ఆసక్తి చూపలేదట.టీడీపీ అధిష్టానం రాఘవరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా పరిగణలోకి తీసుకున్నా.. సర్వేల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డికే ప్రజలు ఓటేశారని ఆయన వైపే మొగ్గ చూపారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రాఘవరెడ్డిపై ఆరోపణలు..అరెస్టులు వంటి కీలక పరిణామాలతో తప్పని పరిస్థితుల్లో మాగుంటనే బరిలో దింపింది టీడీపీ అధిష్టానం. ఓవైపు వయోభారం..మరోవైపు తన కుమారుడి పొలిటికల్ ఎంట్రీ కోసం ఆశపడుతున్న మాగుంట శ్రీనివాసులురెడ్డి..తన తనయుడు రాజకీయ అరంగేట్రానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట.

తాను రాజకీయాల్లో యాక్టీవ్‌గా ఉన్నప్పుడే తన కుమారుడిని వారసుడిగా లైన్‌లోకి దింపి తమ కుటుంబ చరిష్మాను నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉన్నారట మాగుంట. దీంతో జన్మదిన వేడుకల సందర్భంగా తన మనసులో మాటను మరోసారి బయటపెట్టారు ఎంపీ మాగుంట.రాఘవరెడ్డి ఇప్పటికే పొలిటికల్‌గా యాక్టీవ్‌గా ఉంటున్నారు. తన తండ్రి శ్రీనివాసులురెడ్డి రాజకీయ వ్యవహారాలతో పాటు వ్యాపారాల్లో చేదోడువాదోడుగా ఉంటూ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల టైమ్‌లో కూడా రాఘవరెడ్డి ప్రచారం చేశారు. మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒంగోలు పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఏడు నియోజకవర్గాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికల తర్వాత కూడా యాక్టీవ్‌గా ఉంటూ వస్తున్నారు రాఘవరెడ్డి. నియోజకవర్గాల వారీగా నేతలను కలుస్తూ..సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపుతున్నారు. అటు యువతతో..ఇటు సీనియర్ నేతలతో కోఆర్డినేట్ చేసుకుంటూ అందరికీ దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు.ఫ్యామిలీకి 30 ఏళ్ల పొలిటికల్ ట్రాక్ రికార్డు ఉంది. మాగుంట శ్రీనివాసులరెడ్డి తన సోదరుడు మాగుంట సుబ్బిరామిరెడ్డి మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి వచ్చారు. 1998, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఒంగోలు నుంచి ఎంపీగా విజయం సాధించారు. 2014 ఎన్నికలప్పుడు మాగుంట కాంగ్రెస్ పార్టీకి రిజైన్ చేసి టీడీపీలో చేరి 2014లో ఒంగోలు ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2015లో ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల తరుపున ఎమ్మెల్సీగా గెలిచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి..2024 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీచేసి గెలిచారు మాగుంట శ్రీనివాసులురెడ్డి. ఇక ఇప్పుడు తన ఫ్యామిలీ రాజకీయ వారసత్వాన్ని కంటిన్యూ చేసేందుకు కొడుకు రాఘవరెడ్డిని బరిలోకి దింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మరి మాగంటి వారసుడిగా రాఘవరెడ్డి పాలిటిక్స్‌లో ఎంతవరకు రాణిస్తారో చూడాలి మరి.

# స్వదేశీ మంత్ర సక్సెస్

# 87 శాతం మంది చైనా వస్తువులకు 'నో'

ముంబై, అక్టోబరు 22, (న్యూస్ పల్స్) ఈ సంవత్సరం దీపావళి భారత ఆర్థిక వ్యవస్థకు ఒక కొత్త వెలుగు ఇచ్చింది. దేశ మార్కెట్లు మునుపటి అమ్మకాల రికార్డులన్నింటినీ బద్దలు కొట్టాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ నివేదిక ప్రకారం.. ఈ పండుగ సీజన్‌లో భారతదేశం రికార్డు స్థాయిలో రూ.6.05 లక్షల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. ఈ నంబర్ చాలా పెద్దది, ఇది దేశ వ్యాపార చరిత్రలో అతిపెద్ద పండుగ అమ్మకంగా మారింది. ఈ అపూర్వమైన విజయం మార్కెట్లను పునరుజ్జీవింపజేయడమే కాకుండా "ఆత్మనిర్భర్ భారత్" స్ఫూర్తికి అద్భుతమైన విజయం కూడా. అయి పరిశోధన విభాగం నిర్వహించిన ఈ సర్వేలో దేశవ్యాప్తంగా 60 ప్రధాన నగరాలు, అన్ని రాష్ట్ర రాజధానులు, టైర్-2, టైర్-3 నగరాలు ఉన్నాయి.ఈ రికార్డు స్థాయి అమ్మకాల వెనుక ఉన్న అతిపెద్ద శక్తి ఓకల్ ఫర్ లోకల్ అనే చెప్పాలి. అంమి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓకల్ ఫర్ లోకల్, స్వదేశీ దీపావళి కోసం ఇచ్చిన పిలుపు వ్యాపారులు, వినియోగదారులిద్దరినీ అపూర్వమైన రీతిలో ప్రేరేపించిందని అన్నారు. ప్రధాని విజ్ఞప్తి ప్రజలపై ఎంతగానో ప్రభావం చూపించింది. సర్వేలో పాల్గొన్న 87 శాతం మంది వినియోగదారులు విదేశీ, ముఖ్యంగా చైనీస్ ఉత్పత్తుల కంటే భారతీయ వస్తువులను కొనడానికే ఇష్టపడ్డారు. దీని ప్రత్యక్ష ఫలితంగా, చైనా ఉత్పత్తులకు డిమాండ్ బాగా తగ్గింది. గత సంవత్సరంతో పోలిస్తే భారతదేశంలో తయారైన వస్తువుల అమ్మకాలు 25 శాతం పెరిగాయని వ్యాపారులు స్వయంగా నివేదించారు. ఈ మార్పు కేవలం ఆర్థిక గణాంకాలు మాత్రమే కాదు, మార్కెట్‌ను మార్చిన జాతీయవాదం, స్వదేశీ గర్వం స్పష్టమైన తరంగాన్ని ప్రతిబింబిస్తుంది.

ఈ దీపావళి అమ్మకాలలో అత్యంత ఆసక్తికరమైన, ముఖ్యమైన అంశం ఏమిటంటే.. కార్పొరేట్యేతర వ్యాపారాలు ? మన సాంప్రదాయ మార్కెట్లు, చిన్న వ్యాపారులు రూ.6.05 లక్షల కోట్ల టర్నోవర్‌లో సుమారు 85 శాతం వాటాను కలిగి ఉన్నారు. ఈ గణాంకాలు భారతీయ రిటైల్ మార్కెట్ నిజమైన బలాన్ని, లోతైన మూలాలకు నిదర్శనం. పెద్ద ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, మాల్స్ ఉన్నప్పటికీ, భారతదేశ సగటు వ్యాపారి ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాడని ఇది రుజువు చేస్తోంది. గత సంవత్సరం దీపావళి మొత్తం రూ.4.25 లక్షల కోట్ల వాణిజ్యాన్ని సృష్టించింది. ఈ సంవత్సరం 25 శాతం వృద్ధి పొందింది

# కాకినాడ నగర సమగ్ర అభివృద్ధి కి ప్రణాళికలు

కాకినాడ నగర సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సుస్థిరత పౌర సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా నగరాన్ని ఆర్థిక వనరులను బలోపేతం చేయడంతో పాటు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ షణ్మోహన్, మున్సిపల్ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణానికి అనుకూలమైన అన్ని వనరులు ఉన్న కాకినాడ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. నగర సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సుస్థిరత, పౌర సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా నగరాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నమన్నారు. ఇందుకు కాకినాడ నగరంలోని వివిధ మార్గాల ద్వారా ఆదాయ వనరులు సమకూర్చుకొని నగరపాలక సంస్థను రాష్ట్రంలో ఆదర్శమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ ఆదాయ వనరుల మెరుగుపరిచేందుకు ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఇందిలో భాగంగా రానున్న 3 నెలల్లో కొన్ని మార్పులు తీసుకురావడంపై దృష్టి పెట్టినట్లు ఆయన వివరించారు.

# రైల్వే టిక్కెట్ రీ షెడ్యూల్ అవకాశం

హైదరాబాద్, అక్టోబరు 22. దేశంలో ప్రతిరోజూ కోట్లాది మంది ప్రజలు రైలులో ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రయాణికుల కోసం రైల్వే శాఖ వేలాది రైళ్లను నడుపుతోంది. తద్వారా ప్రజలు తక్కువ ఖర్చుతో సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అయితే, కొన్నిసార్లు ప్రయాణం ఫిక్స్ చేసుకున్నాక అనుకోకుండా మీ జర్నీ ప్లాన్ మారుతుంది. అతి కష్టమ్మీద బుక్ చేసుకున్న టికెట్ రద్దు చేసుకుంటే మళ్లీ బుక్ చేసుకోవడం కష్టమే. అందుకే మీరు టిక్కెట్‌ను క్యాన్సిల్ చేసుకోవలసిన అవసరం లేదని రైల్వేశాఖ చెబుతోంది. టికెట్ క్యాన్సిల్ సమస్యను పరిష్కరించడానికి, భారత రైల్వేశాఖ ఇప్పుడు ఒక కొత్త నియమాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, మీ జర్నీ తేదీ మారితే, టికెట్‌ను క్యాన్సిల్ చేయవలసిన అవసరం లేదు. మీరు ఇదివరకు బుక్ చేసుకున్న టికెట్‌తో మరేదైనా తేదీలో ప్రయాణించవచ్చు. అయితే రైల్వేశాఖ ఇందుకోసం కొన్ని షరతులు విధించింది. ఈ కొత్త నియమం ఎలా పని చేస్తుంది, ఎవరికి ప్రయోజనం చేకూరుస్తుందో ఇక్కడ తెలుసుకోండి. టికెట్ బుకింగ్ సిస్టమ్‌లో పెద్ద మార్పులు చేయడానికి భారతీయ రైల్వేశాఖ సిద్ధమవుతోంది. ఇప్పుడు ప్రయాణికులు టికెట్‌ను రద్దు చేయకుండా, వారి ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు. ఉదాహరణకు.. మీరు నవంబర్ 20న రైలు టికెట్ బుక్ చేసుకుంటే, జర్నీని నవంబర్ 22కి వాయిదా వేసుకోవాల్సి వస్తే.. అదే టికెట్‌ను రీషెడ్యూల్ చేయవచ్చు. ఈ సౌకర్యం ఎఖీఉఅ పోర్టల్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకున్న కన్ఫర్మ్ టిక్కెట్‌లకు మాత్రమే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రైల్వే ప్రయాణికులు పాత టికెట్‌ను రద్దు చేసుకుని, కొత్త టికెట్‌ను బుక్ చేసుకుంటున్నారు. తద్వారా టికెట్ క్యాన్సిల్ ఛార్జీలు చెల్లించాలి. కొత్త రూల్ ద్వారా ఈ ఇబ్బంది ఉండదు. కొత్త తేదీలో రైలు ఛార్జీలు ఎక్కువగా ఉంటే, ప్రయాణికుడు పెరిగిన ఛార్జీల వ్యత్యాసాన్ని చెల్లించాలి. ఈ మార్పు ప్రయాణికులకు రైల్వే డిజిటల్ సేవలను మరింత సౌకర్యవంతంగా చేస్తుంది.ఈ కొత్త నియమం ప్రయాణికులకు టికెట్ రద్దు చేయకుండా, వినియోగించుకునేందుకు ఉపశమనం కలిగిస్తుంది. చాలాసార్లు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణాన్ని వాయిదా వేసుకుంటారు. దీనివల్ల టికెట్‌ను రద్దు చేస్తే 25 శాతం నుండచి 50 శాతం వరకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో మరీ ఆలస్యమైతే ఎలాంటి రీఫండ్ కూడా ఉండదు. ఇకనుంచి రైల్వే ప్రయాణికులు తమ టికెట్‌ను రద్దు చేయకుండా ప్రయాణించాలని యోచిస్తోంది. అందుకు బదులుగా ట్రావెల్ డేట్ అప్‌డేట్ చేసుకుంటే సరిపోతుంది. రైల్వేశాఖ కొత్త రూల్ ద్వారా ప్యాసింజర్స్ సమయం, డబ్బు రెండు ఆదా అవుతాయి. కొత్త తేదీలో అదే సీటు మళ్లీ కన్ఫర్మ్ అవుతుందని కాదు. సీటు లభ్యత ఆధారంగా టికెట్ నెంబర్ మారుతుంది. నివేదికల ప్రకారం, రైలు మిస్ అయిన సందర్భంలో కూడా ప్రయాణికులకు పాక్షిక రీఫండ్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా విడుదల కాలేదు.

# 66వేల పెట్టుబడి.. 660 రూపాయిల ఆదాయం

ముంబై, అక్టోబరు 22, (న్యూస్ పల్స్) ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి. పెట్టిన పెట్టుబడిలో పదో వంతు కూడా వారి చేతికి రావడం లేదు. కనీసం పంటను మార్కెట్‌కు తరలించిన ఖర్చులు కూడా రాకపోవడంతో.. అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడం.. చేతికొచ్చిన ఆ మాత్రం పంటకు రేటు లేకపోవడంతో భారీ నష్టాలను చవిచూస్తున్నారు.

మరికొందరు రైతులు.. పంటను కోసి, వాటిని మార్కెట్‌కు తీసుకెళ్లినా ఆ ఖర్చులు కూడా రావడం లేదని.. పంటను కోయకుండా అలాగే పొలాల్లో వదిలేస్తున్నారు.మహారాష్ట్ర రైతు సుదామ్ ఇంగ్లే ఉల్లి సాగు కోసం రూ.66 వేల పెట్టుబడి పెట్టారు. భారీ వర్షాల కారణంగా పంట దెబ్బతినడంతో.. 7.5 క్వింటాళ్ల ఉల్లి పంట మాత్రమే వచ్చింది. ఆ ఉల్లి పంటను మార్కెట్‌కు తరలించగా.. రవాణా ఖర్చులు పోను ఆయనకు కేవలం రూ. 664 మాత్రమే మిగిలాయి. పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో ఆవేదన చెందిన సుదామ్ ఇంగ్లే.. మిగిలిన పంటను అమ్మడం కంటే పొలానికి ఎరువుగా మార్చడమే మేలు అని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఎడతెరిపి లేని వర్షాలు, ధరలు భారీగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ దయనీయ పరిస్థితి మహారాష్ట్రలోని ఉల్లి, టమోటా, సోయాబీన్ వంటి అనేక పంటలు సాగు చేసే రైతులందరిదీ అని ఈ వార్త తెలియజేస్తోంది. పంట కోసం ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు ఈసారి మిగిలింది కన్నీరేనని తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతోంది. పెట్టుబడి ఖర్చులు కూడా తిరిగి రాకపోగా.. కనీసం మార్కెట్‌కు పంటను తరలించిన రవాణా ఖర్చులూ దక్కని దయనీయ పరిస్థితి మహారాష్ట్ర రైతన్నలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది.మహారాష్ట్ర పూణే సమీపంలోని పురందర్‌కు చెందిన రైతు సుదామ్ ఇంగ్లే.. తన పొలంలో ఉల్లి సాగు కోసం సుమారు రూ.66 వేల ఖర్చు చేశారు. అయితే ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతింది. అయినప్పటికీ.. కొంత భాగాన్ని కాపాడి దాన్ని బస్తాల్లో నింపి.. రూ.1,500 ఖర్చు చేసి పురందర్ మార్కెట్ యార్డుకు తరలించారు.అక్కడ 7.5 క్వింటాళ్ల ఉల్లిపాయలను విక్రయించగా.. రవాణా, లోడింగ్ ఖర్చులు (రూ. 1,065) పోను ఆయన చేతికి వచ్చింది కేవలం రూ. 664 మాత్రమే. అంటే రూ.66 వేలు ఖర్చు పెడితే కనీసం వెయ్యి రూపాయలు కూడా మిగలలేదు. ఆ రైతు అమ్మిన ఉల్లిపాయలు నష్టం ఆధారంగా కిలోకు రూ. 3, రూ. 2, రూ. 10 చొప్పున అమ్ముడుపోయాయని తెలుస్తోంది.

తనకు జరిగిన నష్టాన్ని చూసి సుదామ్ ఇంగ్లే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక ఎకరం భూమి నుంచి వచ్చిన పంట మాత్రమేనని.. తనకు మరో ఒకటిన్నర ఎకరాల్లో ఉల్లి పంట ఉందని పేర్కొన్నారు. దాన్ని మార్కెట్‌కు తీసుకెళ్లి మరింత నష్టపోవడం కంటే.. రోటవేటర్ వేసి పొలానికి ఎరువుగా మార్చేస్తానని చెప్పారు. అమ్మడం కంటే అదే లాభదాయకమని వాపోయారు. తన లాంటి పెద్ద రైతుల పరిస్థితే ఇలా ఉంటే.. అప్పులు చేసి సాగు చేస్తున్న చిన్న రైతులు ఎలా బతకాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతాయని ఆయన హెచ్చరించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు.. పడిపోతున్న ధరలు అన్నదాతల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఉల్లిపాయలు, టమోటాలు, బంగాళాదుంపల నుంచి దానిమ్మ, సీతాఫలం, సోయాబీన్ వరకు దాదాపు ప్రతీ పంట పండించిన రైతుకు ఈ సీజన్‌లో ఇలాంటి పరిస్థితే ఎదురైందని చెబుతున్నారు. నాసిక్ ప్రాంతంలో ఏకంగా 80 శాతం ఉల్లిపాయ పంట వర్షాల కారణంగా దెబ్బతినగా.. కాపాడిన పంట కూడా నాణ్యత లేకపోవడం వల్ల అతి తక్కువ ధరలకు అమ్ముడవుతోంది. చేతిలో డబ్బు లేకపోవడంతో రైతులు కొనుగోలు శక్తిని కోల్పోయారు.

దీంతో గ్రామీణ మార్కెట్లలో దీపావళి కళ పూర్తిగా కరువైంది. నగరాల్లో మాత్రమే దీపావళి వేడుకలు జరుగుతున్నాయని.. పల్లెల్లో దీపం కొనుక్కోవడానికి కూడా డబ్బు లేదని పేర్కొంటున్నారు.రైతులు ప్రభుత్వ విధానాలను కూడా తప్పుబట్టారు. 2023లో ఉల్లి ధరలు పెరిగినప్పుడు కేంద్రం ఎగుమతులను నిషేధించడం వల్ల ఇతర దేశాలు అంతర్జాతీయ మార్కెట్‌ను ఆక్రమించాయని, దీనివల్ల భారతదేశం తమ ఎగుమతి వాటాను కోల్పోయిందని ఆరోపించారు. ధరలు పెరిగినప్పుడు ఎగుమతిని నిషేధించిన ప్రభుత్వం.. మార్కెట్ ధరలు కుప్పకూలినప్పుడు గిట్టుబాటు ధర ఇచ్చి ఉల్లి పంటను కొనుగోలు చేయదా అని ప్రశ్నించారు. వ్యవసాయం అంటే కష్టాల జీవితమేనా అని రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతులు గిట్టుబాటు ధర పొందగలిగితేనే రాష్ట్రంలో నేరాలు తగ్గుతాయని.. నిరుద్యోగ యువత నేరాల వైపు వెళ్లదని రైతు నాయకులు అభిప్రాయపడ్డారు.

# నవంబర్ లో టాలీవుడ్ ట్రీట్స్

ముంబై, అక్టోబరు 22, (న్యూస్ పల్స్) నవంబర్ నెల టాలీవుడ్ కి ఎంతో స్పెషల్ కాబోతుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు,రాజమౌళి సినిమాకు సంబంధించిన ఒక కీలక అప్డేట్ గ్రాండ్ గా రివీల్ కాబోతుంది. దీని కోసం టాలీవుడ్ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు మొత్తం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ ఈవెంట్ కి అవతార్ మూవీ డైరెక్టర్ జేమ్స్ కెమరూన్ కూడా రాబోతున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. ఆ రోజు ఆయన చేత టైటిల్ ని రివీల్ చేయించడమే కాకుండా, ఒక గ్లింప్స్ వీడియో ని కూడా విడుదల చేయించబోతున్నారట. దీని తర్వాత ప్రభాస్, రామ్ చరణ్ వరుసగా తమ అభిమానులకు ట్రీట్ ఇవ్వబోతున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'రాజా సాబ్' మూవీ షూటింగ్ లో బిజీ గా ఉన్న సంగతి తెలిసిందే. టాకీ పార్ట్ మొత్తం పూర్తి అయ్యింది కానీ, సాంగ్స్ చిత్రీకరణ మాత్రం బ్యాలన్స్ ఉండిపోయింది.ప్రస్తుతం ఆ సాంగ్స్ చిత్రీకరణ పనిలో ఉంది మూవీ టీం. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియా లో లీకై బాగా వైరల్ అయ్యాయి. ఇదంతా పక్కన పెడితే ఈ సినిమాలోని మొదటి లిరికల్ వీడియో సాంగ్ ని నవంబర్ మొదటి వారం లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు అట. ఓజీ మూవీ మ్యూజిక్ తో యూత్ ఆడియన్స్ ని ఒక ఊపు ఊపిన థమన్, ఈ చిత్రానికి కూడా సంగీతం అందించాడు. ప్రభాస్ కి మొట్టమొదటిసారి పనిచేయడంతో ది బెస్ట్ ఇచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నం చేసాడట థమన్. మొదటి పాటతోనే సిక్సర్ ని కొట్టాలి, ఆడియన్స్ దృష్టిని ఆకర్షించాలి అనే లక్ష్యం తో ఉంది మూవీ టీం. అందుకు తగ్గట్టు గానే మొదటి పాటని డిజైన్ చేశారట. ఇందులో ప్రభాస్ డ్యాన్స్ కూడా మేజర్ హైలైట్ గా ఉండబోతుందని టాక్.మరోపక్క గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా తన అభిమానులకు స్వీట్ సర్ప్రైజ్ ఇవ్వబోతున్నాడు. ప్రస్తుతం బుచ్చి బాబు తో ఆయన 'పెద్ది' అనే చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు ఏఖీ రెహమాన్ మ్యూజిక్ ని అందిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మొదటి లిరికల్ వీడియో సాంగ్ ని కూడా నవంబర్ నెలలోనే విడుదల చేయబోతున్నారట. అలా నవంబర్ లో స్టార్ హీరోల సినిమాలు విడుదల కాకపోయినా, వాళ్ళ కొత్త సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ తో అభిమానులను వరుసగా ఉక్కిరిబిక్కిరి చేయబోతున్నారు. 'రాజా సాబ్' చిత్రం జనవరి 9 న విడుదల కాబోతుండగా, 'పెద్ది' చిత్రం మార్చి 26 న విడుదల కాబోతుంది.

## మెదక్ కాంగ్రెస్ లో కలహాల కాపురం

మెదక్ ,అక్టోబరు 22, జహీరాబాద్ సెగ్మెంట్ రాష్ట్రంలోనే కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నియోజకవర్గాలలో ఒకటి. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి అత్యంత సన్నిహితుడిగా ఉన్న బాగారెడ్డి ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మలిచారు. ఆ తర్వాత గీతారెడ్డి ఆ పరంపరను కొనసాగిస్తూ వచ్చారు.అయితే గత కొంత కాలంగా గీతారెడ్డి వయోభారంతో నియోజకవర్గ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గత ఎన్నికల్లో ఆమె పోటీకి దూరంగా ఉండిపోవడంతో వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి చంద్రశేఖ పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావు చేతిలో ఓడిపోయారు. తన ఓటమికి సెట్విన్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డితో పాటు మరో నేత ఉజ్వల్ రెడ్డే కారణమని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆరోపణలు గుప్పించడంతో గ్రూపు రాజకీయాలకు తెరలేచినట్లైంది.సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, మరో నాయకుడు ఉజ్వల్‌రెడ్డి, చంద్రశేఖర్ ముగ్గురు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారట. ఇటీవల జహీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డిని చంద్రశేఖర్ సస్పెండ్ చేశాడు. అయితే ఆ సస్పెన్షన్ చెల్లదంటూ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి వెంటనే ప్రకటించడం సంచలనం రేపింది.తను ముఖ్యకార్యకర్తల సమావేశం పెడితే కార్యకర్తల్ని నర్సింహారెడ్డి రాకుండా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని, అందుకే సస్పెండ్ చేయాల్సి వచ్చిందని చంద్రశేఖర్ చెప్తున్నారు. నర్సింహారెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు గిరిధర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. ఈ పరిణామాలతో గ్రూపు రాజకీయాలు మరోసారి భగ్గుమన్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే సీటుగా ఉన్న జహీరాబాద్‌లో చంద్రశేఖర్ ఓడిపోవడానికి ఆయన వ్యవహారశైలే ప్రధాన కారణమని గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు.

# పతాకస్థాయికి చేరిన ప్రచారం

హైదరాబాద్, అక్టోబరు 22, జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. మరో 20 రోజుల పాటు ఎన్నికల ప్రచారం జరగనుంది. నవంబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఉపఎన్నిక ప్రచార ఘట్టం ముగియనుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఉపఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. పార్టీ కార్యకర్తలు, నేతలు తమ పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కృషి చేస్తున్నారు. అయితే, ఇప్పటి వరకు అధికార కాంగ్రెస్ గెలుపుకు సీఎం రేవంత్ రెడ్డి, సిట్టింగ్ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఎప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. వీరిద్దరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారా, లేదా అన్న చర్చ సాగుతోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం వేడెక్కింది. ప్రస్తుతం ఈ ఉపఎన్నిక అటు అధికార కాంగ్రెస్‌కు, ఇటు సిట్టింగ్ స్థానం కాపాడుకొని తన బలాన్ని రుజువు చేసుకునేందుకు బీఆర్ఎస్‌కు కీలకం. అయితే, ఇప్పటి వరకు అటు సీఎం రేవంత్ రెడ్డి కానీ, ఇటు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కానీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. అయితే, మరో 20 రోజుల పాటు ఈ ఎన్నికల ప్రచారం సాగనుంది. ఇప్పటికే సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ ఈ ఎన్నికల గెలుపు వ్యూహాలపై పలు దఫాలుగా పార్టీ ముఖ్యులతో సమీక్షలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అటు కాంగ్రెస్ నుండి మంత్రులు రంగంలోకి దిగి ప్రచారంలో తమదైన శైలిలో ముందుకు సాగుతుంటే, ఇటు బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే, ఇప్పటి దాకా తాజా, మాజీ సీఎంల ప్రచార షెడ్యూల్‌పై మాత్రం అటు గాంధీ భవన్ వర్గాలు, ఇటు తెలంగాణ భవన్ వర్గాలు నోరు విప్పడం లేదు. ఇప్పటి దాకా అన్ని పార్టీలు తమ పార్టీ అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా దృష్టి పెట్టాయి. బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత అభ్యర్థిగా ఉన్నారు. ఇక కాంగ్రెస్ నుండి నవీన్ యాదవ్, బీజేపీ నుండి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. శాసన సభ షెడ్యూల్ విడుదల నుండి నేటి వరకు అభ్యర్థి ఎంపిక, ప్రచార వ్యూహాలపై మూడు పార్టీలు దృష్టి పెట్టాయి. అభ్యర్థులు ఖరారు కావడంతో పార్టీ నేతలంతా జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బాట పట్టారు. కాంగ్రెస్ నుండి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు ప్రచారంలో పాల్గొన్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. అయితే, ఇప్పటి దాకా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార షెడ్యూల్ మాత్రం ఖరారు కాలేదు. ఎన్నికల ప్రచారం మరో మూడు వారాలు సాగనుండడంతో, చివరి వారం రోడ్ షోలు నిర్వహించే అవకాశం ఉందని హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు. మరోవైపు, గత శాసన సభ ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాని పరిస్థితి ఉంది. అయినా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ ఉపఎన్నికలోనూ అదే ఫలితం రావచ్చని కొందరు నేతలు చెపుతుంటే, హైడ్రామా కారణంగా నగర ఓటర్లలో కాంగ్రెస్ పట్ల కొంత విముఖత ఉందని, ఇది ప్రభావం ఈ ఉపఎన్నిక ఫలితంపై చూపవచ్చని మరి కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఒకటి రెండు ప్రచార సభల్లో పాల్గొనవచ్చు లేదా పాల్గొనకపోవచ్చని చెబుతున్నారు. సీఎం ప్రచారం చేసినా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ గెలవకపోతే అది రాజకీయంగా ఓ మచ్చగా మిగలవచ్చని, అందుకే ఈ ఉపఎన్నిక ప్రచారానికి దూరంగా ఉండవచ్చని చెబుతున్నారు. అయితే, ఇప్పటి వరకు అలాంటి సంకేతాలు ఏవీ సీఎం నుండి రాలేదన్నది ఆయన సన్నిహితుల మాట. ఇప్పటి దాకా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో అటు కేటీఆర్, ఇటు హరీశ్ రావులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారే మాజీ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ప్రచారం సాగిస్తున్నారు. అయితే, ఈ ఉపఎన్నికల ప్రచారంలో కేసీఆర్ అసలు పాల్గొంటారా, లేదా అన్న చర్చ సాగుతోంది. సాధారణ ఎన్నికల్లో సైతం కేసీఆర్ చివరి నిమిషంలోనే ప్రచారంలో పాల్గొనడం జరుగుతూ ఉండేది. అయితే, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో సైతం కేసీఆర్ ప్రచారంలో పాల్గొనలేదు. ఆ ఎన్నికల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నేత పద్మారావ్ గౌడ్‌లే ప్రచారం నిర్వహించారు. ఆ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేశ్ విజయం సాధించారు. అయితే, ఇటీవలి పార్టీలో జరిగిన పరిణామాలు, అటు ప్రభుత్వ విచారణలు, ఆరోపణల నేపథ్యంలో కేసీఆర్ ఉపఎన్నిక ప్రచార బరిలో దిగుతారా, లేదా అన్న చర్చ సాగుతోంది. అయితే, పార్టీ ముఖ్యనేతలు మాత్రం ఒకటి రెండు ప్రచార సభలు లేదా రోడ్ షోలు నిర్వహించాలని పార్టీ అధినేతను కోరినట్లు సమాచారం. ఇప్పటి దాకా ఈ విషయంలో కేసీఆర్ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ బలంగా తయారవడానికి బీజేపీ ఎన్నో ఏళ్ల నుండి కృషి చేస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో తన బలాన్ని పెంచుకోవాలన్నది ఆ పార్టీ వ్యూహం. అందుకు వేదికగా జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో తన సత్తా చాటేందుకు కమలం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఆ పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత రాంచందర్ రావుకు ఇది తొలి పరీక్ష. ఈ ఉపఎన్నికలో సత్తా చాటాలని ఆయన భావిస్తున్నారు. అంతే కాకుండా, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జూబ్లీ హిల్స్ ఉండడంతో అక్కడి నుండి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి సైతం ఈ స్థానంలో కమలం పార్టీ వికసించాలని కోరుకుంటున్నారు. గతంలో ఇక్కడి నుండే పోటీ చేసి ఓడిపోయిన దీపక్ రెడ్డికి టికెట్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపు బాట పట్టాలని, తద్వారా రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయం అని చాటేందుకు కమలం నేతలు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఈ దిశగా ఇప్పటికే కిషన్ రెడ్డి, రాంచందర్ రావులు ప్రచార బాట పట్టారు. మరి కొద్ది రోజుల్లో మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ నుండి ముఖ్యనేతలు ఇప్పటికే ప్రచార బరిలో దిగగా, అధికార కాంగ్రెస్ పార్టీ నుండి సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రచార తీరుతెన్నులపైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది. అటు కాంగ్రెస్ నుండి సీఎం రేవంత్, ఇటు బీఆర్ఎస్ నుండి కేసీఆర్, బీజేపీ నుండి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్ వంటి వారు ప్రచారంలోకి దిగితే మాత్రం ఈ పోటీ రసవత్తరంగా మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# పీక్స్ కు చేరిన పొలిటికల్ హీట్

హైదరాబాద్, అక్టోబరు 22, తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు గతంలో ఎన్నడూ లేనంతగా పొలిటికల్ హీట్ ను పీక్స్ కు తీసుకెళ్లాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వచ్చిన విషయం తెలిసిందే.

సాధారణంగా సిట్టింగ్ సీటుకు అనివార్య కారణాల వల్ల మధ్యలో ఎన్నికలొస్తే, సానుభూతి పైనే సిట్టింగ్ ఎమ్మెల్యే కు చెందిన పార్టీ ఆశలు పెట్టుకుంటుంది. అందులోనూ మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించడంతో సానుభూతి ఓటింగ్ పై ఇంకాస్త ఎక్కువ ఆశలే పెట్టుకుంది బీఆర్ ఎస్ పార్టీ. దీనికితోడు జూబ్లీహిల్స్ బరిలో నిలిచిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీత ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న తీరు, కాస్త కొత్తగా ఉంది. కేటీఆర్ వంటి కీలక నేతలు పాల్గొన్న బీఆర్ ఎస్ ఎన్నికల సభల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సునీత భావోద్వేగం ఆపుకోలేక, భర్తను అభిమానించే కార్యకర్తలను చూసి తీవ్ర దుఃఖంతో కన్నీళ్లు పెట్టుకుంటున్న తీరు చూసి సొంత పార్టీ నేతలే షాకవుతున్నారు. కనీసం వేదికపై నోటి నుండి మాటలు రాలేనంతగా ఆమె విలపిస్తుంటే, మాగంటి గోపీనాథ్ అభిమానులే కాదు, చూస్తున్న ఓటర్లను సైతం కలచివేస్తోంది. భర్త, పిల్లలు తప్ప ఇన్నాళ్లు రాజకీయాలను కన్నెత్తి చూడని సునీత ,ఇప్పుడు ఏకంగా హో?రాహోరీ పోరులో ఎమ్మెల్యేగా గెలుపు కోసం అధికార పార్టీతోనే పోటీపడుతున్నారు. కన్నీళ్లే ప్రచారాస్త్రంగా మాగంటి సునీత ప్రచారం కొనసాగుతున్న తీరుపై కాంగ్రెస్ నేతలు విమర్శలతో విరుచుకుపడుతుంటే, మరోవైపు బీఆర్ ఎస్ నేతలు, సోషల్ మీడియాలో సైతం సునీతకు గట్టిగానే మద్దతు లభిస్తోంది. గతంలో జూబ్లీహిల్స్ లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి, నమ్మిన క్యాడర్, నమ్ముకున్న నియోజకవర్గ ఓటర్లతోపాటు భార్య సునీతపై సానుభూతి ఖచ్చితంగా వర్కవుట్ అవుతుందనే కొండంత ఆశతో ఉన్నారు బీఆర్ ఎస్ నేతలు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీపడుతన్న నవీన్ కుమార్ యాదవ్ సైతం రాజకీయాల్లో తానేం తక్కువ కాదంటూ మొదటి నుండి జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. తీవ్ర పోటీలో సైతం సీటు దక్కించుకున్న నవీన్ , సీటు ప్రకటన క్షణం నుండి నామినేషన్ వేసే వరకూ పార్టీలో సీనియర్లు, కుల పెద్దలు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన బీసీ నేతలు ఇలా ప్రతీ ఒక్కరినీ స్వయంగా వెళ్లి కలసి ,వారి మద్దతు తీసుకున్నారు. తనకు సీటు కేటాయించుకుండా అడ్డుపడ్డ అంజన్ కుమార్ యాదవ్ , అనిల్ కుమార్ యాదవ్ లను సైతం తానే స్వయంగా వెళ్లి కలసి , వారి మెప్పుపొందారంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు. ప్రతిపక్ష బీఆర్ ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కూడా నవీన్ కలిసారంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు. ఇలా పార్టీలతో సంబంధం లేకుండా మనోడు అనిపించుకునేలా నవీన్ వ్యూహాత్మకంగా దూసుకుపోతున్నారు. గతంలో రెండు సార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం, ముఖ్యంగా ఎంఐఎం మద్దతు దండిగా ఉన్న నేపథ్యంలో గెలుపు పై గట్టి ధీమాతో ఉన్నారు నవీన్ కుమార్ యాదవ్. నామినేషన్ ముందు వరకూ శత్రువులను సైతం దగ్గర చేసుకునే ప్రయత్నం చేయడం, నామినేషన్ తరువాత ఓటర్లను ఆకర్షించేలా ప్రచారం ముమ్మరం చేయడం ద్వారా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి,సానుభూతి, బీఆర్ ఎస్ బలమైన క్యాడర్ ను తట్టుకుని నవిన్ విజయం సాధిస్తారా లేదా అనేది వేచిచూడాలి. జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్ది లంకల దీపక్ రెడ్డి ఎన్నికల ప్రచారం తీరు కాంగ్రెస్ , బీఆర్ ఎస్ కు దీటుగా కొనసాగుతో?ంది. గత ప్రభుత్వాలు జూబ్లీహిల్స్ ను ఏమాత్రం అభివృద్ది చేయలేదని,బిజేపి అధికారంలోకి వస్తే ,మేం చేయబోయే అభివృద్ది రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు దీపక్ రెడ్డి. గత ఎన్నికల సమయంలో మేము మూడవ స్దానంలో ఉన్నాం. ఇప్పుడు రెండ స్దానికి? చేరుకున్నాం. నెక్ట్స్ ఈ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయమే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎఐఎం ,కాంగ్రెస్ కలిసినా భయంలేదు. మాకు పదిశాతం ఓట్లు పెరిగితే చాలు గెలిచితీరుతామంటున్నారు. దేశంలో మోదీ అభివృద్ది , కిషన్ రెడ్డి నాయకత్వంతో గెలుపు పక్కా అంటూ లెక్కలు చెప్పేస్తున్నారు. పోటీ బీఆర్ ఎస్ వర్సెస్ బీజేపి మధ్యే ఉంది.

గెలిచేది బీజేపినేని, ఓటర్లను ఆకట్టుకుంటూ ప్రచారం పీక్స్ కు తీసుకెళుతున్నారు లంకల దీపక్ రెడ్డి. అధికార కాంగ్రెస్ ను లైట్ తీసుకున్న బీజేపి అభ్యర్ది గెలుపు లెక్కలు పోలింగ్ పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ తెస్తాయో , లేదో వేచిచూడాలి.

# భీమేశ్వర ఆలయంలో కార్తీకమాసం పూజలు

సామర్లకోట పంచారామ క్షేత్రాలో ఒకటైన కాకినాడ జిల్లా సామర్లకోట బాలత్రిపుర సుందరి సమేత శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి...ఈవో బల్ల నీలకంఠం,ఆలయ కమిటీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.తెల్లవారుజామున స్వామివారి తొలి పూజ నిర్వహించారు.ఆలయ కోనేరులో స్థానాలు ఆచరించి భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని,అమ్మవారిని దర్శించుకున్నారు.

# 8 ఏళ్ల పాటు ఒంటరి పోరాటం చేసిన శివరంజని

హైదరాబాద్, అక్టోబరు 22,పట్టువదలని విక్రమార్కుడి కథలు మనం చిన్నప్పుడు చదువుకిని ఉంటాం.. కానీ హైదరాబాద్‌కు చెందిన పిల్లల వైద్యురాలు శివరంజని సంతోష్ చేసిన పోరాటం.. దేశ ఆరోగ్య విభాగాన్ని కదిలించింది. సమాజపు ఆరోగ్య పరిరక్షణ కోసం, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం కోసం గళం వినిపించిన ఆమె ప్రయత్నాలు ఫలాన్నిచ్చాయి. ఆమె సాధించిన విజయం ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఫుడ్ సేఫ్టీ కమిషనర్లు మరియు లైసెన్స్ అధికారి?లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది: “ఇకపై ఎలాంటి ఫుడ్ ప్రొడక్ట్స్‌పై అనే పదాన్ని వాడకూడదని నిర్దేశించింది. ఇందుకోసం హైదరాబాద్‌కు చెందిన శివరంజని 8ఏళ్లపాటు పోరాటం చేశారు. ఆమె పోరాటం ఫలించి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ ప్రాంతంలో చిన్నపిల్లల క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ శివరంజని. లేబుల్‌తో టెట్రా ప్యాక్‌లలో విక్రయిస్తున్న ఎనర్జీ డ్రింకులు ఆరోగ్యానికి హానికరం అని గుర్తించారు. వాటి విక్రయాలు ఆపేయాలని... పేరు తీసేయాలని ఆమె డిమాండ్ చేస్తూ..వచ్చారు. దీనిపై 8ఏళ్ల పాటు సుదీర్ఘంగా పోరాటం చేశారు. ఎట్టకేలకు అక్టోబర్ 14న అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్డర్ వచ్చిన వెంటనే డాక్టర్ శివరంజనీ భావోద్వేగానికి గురయ్యారు. 8 ఏళ్లపాటు తాము ఎంత పోరాటం చేసిందీ తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. “ఇది నాకు చాలా పెద్ద రిలీఫ్‌గా ఉంది. ఇన్నేళ్ళుగా ప్రైవేటు కంపెనీలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాయి. అసలు అనేది ప్రాణాలు కాపాడే ఔషధం. దీన్ని తప్పుడు లేబులింగ్, వక్రీకృత మార్కెటింగ్ ద్వారా సంప్రదించి, అసలు దీన్ని తీసుకుంటే ? ముఖ్యంగా పిల్లలకు, పెద్దలకు డయేరియా మరింత ముదిరేలా చేస్తుంది. ఈ అవినీతి మీద పోరాటం ఇప్పుడు ఫలితాన్నిచ్చింద”న్నారు. అధిక చక్కెరవున్న డ్రింక్స్ ను అనే పేరు ద్వారా ప్రజలకు అమ్మడమే కాకుండా, ఔషధాలుగా ప్రచారం చేశారు. “ఒకవైపు మన దేశంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో 13% మరణాలకు డయేరియా కారణమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పేరుతో పిల్లలకు తప్పు సమాచారం ఇచ్చిన వారిని ఎలా క్షమించగలం?” అని డా. శివరంజని ప్రశ్నించారు.ప్రపంచవ్యాప్తంగా అనేది చికిత్స కోసం ఉపయోగించే ప్రత్యేకమైన ఫార్ములా. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ చేసిన ఫార్ములా ప్రకారం లీటర్‌కు 2.6 గ్రాములు సోడియం క్లోరైడ్, 1.5 గ్రాముల పొటాషియం క్లోరైడ్, 2.9 గ్రాముల సోడియం సిట్రేట్, 13.5 గ్రాముల డెక్స్ట్రోస్ ఉండాలి. ఇది డయేరియా వంటి పరిస్థితులలో భద్రతగా శరీరాన్ని రక్షించడానికి, ఒత్తిడిని తగ్గించడానికే కేటాయించారు. శరీరం నీరసించిపోయినప్పుడు.. లవణాలను ఎక్కువగా కోల్పోయినప్పుడు వైద్యులు దీనిని సిఫారసు చేస్తారు. కానీ ఇదే పేరుతో మార్కెట్‌లో చాలా ఎనర్జీ డ్రింకులు వచ్చేశాయి. పేరుతో ఎనర్జీ డ్రింక్స్, ఇతర తేనె/ఫ్రూట్ బేస్డ్ డ్రింక్స్ అమ్ముతున్నారనే విషయం డాక్టర్ శివరంజని గమనించారు. ఈ డ్రింక్‌లలో చక్కెర అధికంగా ఉండడం, అసలు ాఖీాకు అవసరమైన సంతులిత లవణాలు ఉన్నదీ లేదో తెలియదు. కొన్ని ప్యాకెట్ల లీటర్‌కు 120 గ్రాముల కంటే ఎక్కువ చక్కెర! అలాంటి డ్రింక్‌లు అసలు డీహైడ్రేషన్ ఉన్న చిన్నారులకు మరింత ప్రమాదకరం. ప్రమాదకరమైన చెక్కర పానీయాలన్ని పేరుతో అమ్మకాలు చేయడంపై నేరుగా పోరటానికి దిగారు శివరంజని..!మొదట్లో ఆమె, సోషల్ మీడియా వేదికల ద్వారా ఈ మోసాన్ని తేల్చుకునే ప్రయత్నం చేశారు. అందరినీ హెచ్చరించారు, “మీరు పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టవద్దు.” యధేచ్ఛగా కంపెనీలు అని ప్రచారం చేసే ఉత్పత్తులను నిలిపేయాలని కోరారు. రెగ్యులేటరీ అధికారి దగ్గర స్పందన రాలేదు. చివరకు ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించారు. అక్కడ కూడా అనుకున్నంత స్పందన లేదు. 2022లో తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. మొదట కోర్టు ఆమెతోఏకీభవించింది. 2022 ఏప్రిల్‌లో ఫేక్ ఎనర్జీ డ్రింక్స్‌పై ాఖీా ట్యాగ్ వేయడాన్ని నిషేధించింది. కానీ, కొన్ని నెలలకే వెనకడుగు వేసింది. ‘ఈ డ్రింక్ చిఊా ప్రమాణాలకు అనుగునమైన ాఖీా కాదు’ అనే డిస్క్లెయిమర్‌తో బ్రాండ్‌ను తిరిగి అనుమతించింది. ఫార్మా జెయింట్స్ ఏదో ఒక రూపంలో తనను ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న శివరంజనీ పోరాటాన్ని మరింత తీవ్రం చేశారు. ఈసారి కేంద్ర ఆరోగ్యశాఖ బ్రాండ్ ఎనర్జీ డ్రింకులు తయారు చేస్తున్న సంస్థలను పార్టీలను చేస్తూ మరో ఖఎఒ వేశారు. ఆమె ఫోరాటం ఫలించి అక్టోబర్ 14న తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రమాణాలకు లోబడి లేనటువంటి ఒక్క ఉత్పత్తి కూడా ాఖీా ట్యాగ్ వాడరాదు. పేరు, ట్రేడ్‌మార్క్, బ్రాండ్లలో ఉపయోగించినా నిబంధనలకు విరుద్ధమే. అని ఆదేశాలిచ్చింది. ఇప్పటిదాకా చేపట్టిన డాక్టర్ శివరంజని పోరాటం ద్వారా దేశవ్యాప్తంగా వేల కొలదిగా చిన్నారులకు, వారికి పట్టిన తల్లిదండ్రులకు అండగా నిలిచారు. ఒక్క మహిళ నిరల్లాడిన దీర్ఘకాల పోరాటం భారత ఆరోగ్య రంగాన్ని మారుస్తూ, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.డాక్టర్ శివరంజని పోరాటం, ఫార్మా కంపెనీలను ఎదుర్కొని ఆమె చూపించిన తెగువ.. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో చారిత్రక స్థానం సంపాదించాయి. ముఖ్యంగా సరైన అవగాహన లేక.. మెడికల్ షాపుల్లో అమ్ముతున్న అధిక చెక్కర కలిగిన ఎనర్జీ డ్రింకులను కొనుగోలు చేస్తూ.. పిల్లల ఆరోగ్యాన్ని చేతులారా చెడగొట్టుకుంటున్నారు

# ఆగి ఉన్న లారీని కారు ఢీకొని ఒకరి మృతి




తూర్పుగోదావరి కడియం మండలం కడియపులంక (బుర్రిలంక) గోకుల్ నర్సరీ సమీపంలో 216ఏ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. గాజువాక అగనంపూడికి చెందిన దాసరి కిరణ్ కుమార్ (26) విజయవాడ నుండి విశాఖపట్నం కారులో వెళుతూ బుధవారం ఉదయం కడియపులంక వద్ద ఆగి ఉన్న లారీని అదుపుతప్పి కారుతో ఢీ కొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు వారు వెల్లడించారు. హైవే సేఫ్టీ అధికారులు క్రేన్ సహాయంతో లారీ నుండి కారును వేరు చేసి మృతదేహాన్ని బయటకు తీశారు. దీనిపై కడియం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు.

## దూసుకెళ్లిన బొలెరో.. ఒకరు మృతి, 9 మంది పరిస్థితి విషమం

అల్లూరి జిల్లాలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జీకే వీధి మండలం రింతాడ వద్ద కూరగాయలు విక్రయిస్తున్న గిరిజనులపైకి దూసుకెళ్లిన బొలెరో వాహనం దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరి మృతి చెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తృటిలో తప్పిన ప్రమాదం

తిరువనంతపురం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రమాదం తృటిలో తప్పింది. ఆమె ల్యాండ్ అయిన హెలిప్యాడ్ కుంగడంతో హెలికాప్టర్ ఒక పక్కకు ఒరిగింది. కేరళ రాష్ట్రం కొచ్చిలోని ప్రమదం స్టేడియంలో ద్రౌపది ముర్ము ల్యాండ్ అయిన హెలిప్యాడ్ కుంగడంతో, హెలికాప్టర్ ఒక పక్కకు ఒరిగిపోయింది. వెంటనే పోలీసులు అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై హెలికాప్టర్ను నెట్టి పక్కకు పెట్టారు.

సికింద్రాబాద్ తుకారాం గేట్ పీఎస్ పరిధి అడ్డగుట్ట డీ సెక్షన్ లో యువకుడు ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతుడు మహేష్(38) కు భార్య ఇద్దరు పిల్లలు వున్నారు. మద్యానికి బానిసై ఆరోగ్య, కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నాడు.

## యాదాద్రిలో గిరిప్రదర్శన

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం “స్వాతి” సందర్భంగా గిరిప్రదక్షిణ లో.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## తాగిన మత్తులో కానిస్టేబుల్ పై దాడి చేసిన యువకుడు

నిర్మల్ మొన్న నిజామాబాద్ లో కానిస్టేబుల్ పై జరిగిన దాడి ఘటన మరవక ముందే నిర్మల్ లో మరో కానిస్టేబుల్ పై దాడి జరిగింది. నిర్మల్ పట్టణం లో మద్యం మత్తులో మహమ్మద్ అన్వర్ అనే యువకుడు కానిస్టేబుల్ పై బ్లేడుతో దాడిచేసాడు. స్థానికులు అన్వర్ ను పట్టుకుని పట్టుకుని పోలీసులకు అప్పజెప్పారు. నిర్మల్ పట్టణం నగరేశ్వరవాడ టెంపుల్ వద్ద బైక్ పై వెళ్తున్న యువకుడ్ని ఆపి కానిస్టేబుల్ రెహమాన్ వివరాలు అడిగాడు. దాంతో అన్వర్ ఆగ్రహంతో తనను తాను గాయపరచుకొని , కానిస్టేబుల్ పై బ్లేడ్ తో దాడి చేసాడు. నిందితుడు నిర్మల్ పట్టణం బుధవార్ పేట్ కాలానికి చెందిన వాడు. పోలీసులు కేసు నమోదు చేసారు.

### కార్తీక మాసం మొదటి రోజు కీసరగుట్టకు పోటెత్తిన భక్తులు

మేడ్చల్ పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం మొదటి రోజు శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కీసరగుట్టలో భక్తులు తెల్లవారు జామునుండే భారులు తీరారు. కార్తీక మాసం మొదటి రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు సాయంత్రం ఆకాశ దీపం చూసేందుకు భక్తులు ఆసక్తి చూపిస్తారని ఆలయ ప్రధాన అర్చకులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ నారాయణ శర్మ తెలిపారు. గత ఏడాది తో పోలిస్తే ఈ సంవత్సరం కార్తీక మాసంలో భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు.

# హైదరాబాద్ లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు

హైదరాబాద్, అక్టోబరు 22, దేశంలోని మెట్రో నగరాలు ఒక్కో రంగంలో కీలక హబ్‌లుగా ఉన్నాయి. బెంగళూరు ఐటీ, పరిశోధనాభివృద్ధికి, ముంబై బీఎఫ్ఎస్ఐకి, హైదరాబాద్ ఫార్మా, ఐటీ, కృత్రిమ మేధస్సుకు, పుణె ఇంజనీరింగ్‌కు, ఢిల్లీ, ఎన్సీఆర్ ఈ కామర్స్, చెన్నై తయారీ రంగాలకు కేంద్రాలుగా ఉన్నాయి. ఖర్చును ఆదా చేసే కేంద్రాల నుంచి ఆవిష్కరణ, విలువ ఆధారిత సేవలకు వ్యూహాత్మక కేంద్రాలుగా అవి రూపాంతరం చెందుతున్నాయి. జీసీసీలు అనేవి బహుళ జాతి సంస్థల ఆఫ్‌షోర్ యూనిట్లు. ఇవి ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలను ఏకీకృతం చేసి కేంద్రాలు. దేశంలో కృత్రిమ మేధస్సు(ఏఐ), మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో వృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయి. భారత్‌లో జీసీసీల ఏర్పాటుకు అమెరికాకు చెందిన కంపెనీలే ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నాయి. 2021 నుంచి ఇండియాలో జరిగిన జీసీసీ లీజులలో యూఎస్ కంపెనీల వాటా ఏకంగా 70 శాతంగా ఉందంటే డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు, గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజాలు ఈ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. ఇతర దేశాల్లోని ప్రతిభావంతుల సేవలను, కార్యనిర్వహణ సామర్థ్యాన్ని తక్కువ ఖర్చుతో ఉపయోగించుకోవడానికి ఎంఎన్సీ కంపెనీలు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేస్తాయి. వాటినే గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీ)గా పిలుస్తారు. ఆ కంపెనీలు తమ వ్యాపార వృద్ధికి ఈ కేంద్రాలలోని మానవ, సాంకేతిక వనరులను వినియోగించుకొంటాయి. హైదరాబాద్ కేంద్రంగా నడిచే జీసీసీలు దేశవ్యాప్తంగా స్టార్టప్ కల్చర్‌కు దశ, దిశను చూపుతున్నట్టు నిపుణులు చెప్తున్నారు. దేశంలో జీసీసీల లిస్టులో చూస్తే బెంగళూరు అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత మూడో స్థానంలో ఉన్న చెన్నై కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఫార్మా, బయోటెక్ రంగాల్లో కార్యకలాపాలు సాగించే కంపెనీలకు హైదరాబాద్ మొదటి ఎంపికగా నిలుస్తుందని రిపోర్టుల్లో తెలిసింది.ప్రపంచ దిగ్గజ కంపెనీలు తమ గ్లోబల్ కేపబులిటీ సెంటర్లను (ఉఅఅ) హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి క్యూకట్టాయి. జీసీసీలను ఆకర్షించడంలో 'సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా'గా పిలిచే బెంగళూరును తోసిరాజని హైదరాబాద్ ముందువరుసలో నిలిచిందంటే కేసీఆర్ ప్రభుత్వం వేసిన అప్పటి 'ఐటీ' పునాదులేనని చెప్పకతప్పదు. గ్లోబల్ టెక్ కంపెనీలను ఏర్పాటు చేయడమే కాదు సుశిక్షితులైన ఉద్యోగులను కూడా అందిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షించడంలో హైదరాబాద్ దేశానికే దిక్సూచీగా నిలిచింది. అందుకే గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల(జీసీసీ)కు కేంద్ర బిందువుగా హైదరాబాద్ మారింది. దేశవ్యాప్తంగా రెండు వేల జీసీసీ ఎకో సిస్టమ్‌లుండగా.. హైదరాబాద్‌లోనే 355 జీసీసీలున్నాయి. దేశంలో కొత్తగా ప్రారంభించే ప్రతీ 100 జీసీసీల్లో 18 సెంటర్లు హైదరాబాద్‌లోనే కొలువుదీరుతున్నాయి. తద్వారా దేశంలో అత్యధికంగా జీసీసీ సెంటర్లు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరుసలో నిలిచింది. హైదరాబాద్‌లోని మొత్తం జీసీసీల్లో 3 లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. వచ్చే ఐదు నుంచి ఏడేండ్ల కాలంలో 35-40 శాతం కొత్త జీసీసీలు మన దేశంలో ప్రారంభం కానున్నట్టు నివేదికలు చెప్తున్నాయి. వాటన్నింటికీ గమ్యస్థానం హైదరాబాద్ కాబోతున్నట్టు పారిశ్రామిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఐటీ, రీసెర్చ్, ఫైనాన్స్, కస్టమర్ సేవల కోసం ఎంఎన్సీలు హైదరాబాద్‌లో ఇప్పటికే వందలాది జీసీసీలను ఏర్పాటు చేశాయి.టెక్ కంపెనీలు కూడా తమ వ్యాపార విస్తరణకోసం జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)లు ఏర్పాటు చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం 100 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్లు అంటే భారత దేశ కరెన్సీలో సుమారు రూ.860 కోట్ల నుంచి రూ.8600 కోట్ల వరకు టర్నోవర్ ఉన్న మధ్య స్థాయి టెక్ కంపెనీలు ఏర్పాటు చేస్తోన్న జీసీసీ కేంద్రాలను మధ్య స్థాయి మార్కెట్ జీసీసీలుగా చెబుతారు. ఈ జీజీసీలు టెక్నాలజీ పరిశ్రమ విస్తరణలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నట్లు నాస్కామ్-జిన్నోవా రిపోర్ట్ తెలిపింది. అందులో చాలా కంపెనీలు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని జిసిసి సెంటర్లను ప్రారంభించాయి. మధ్య స్థాయి టెక్ కంపెనీల జీసీసీల్లో హైదరాబాద్ నగరం జోరు కనబరుస్తోంది. భాగ్యనగరంతో పాటు బెంగళూరు, ఢల్లీ? ఎన్సీఆర్, చెన్నై నగరాల్లో జీసీసీ కేంద్రాలు అధికంగా ఏర్పాటవుతున్నాయి. కొత్తగా ఏర్పాటు చేస్తున్న జీసీసీల్లో 74 శాతం మేర ఈ నగరాలకే వస్తున్నాయని ఓ నివేదిక తెలిపింది. బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో టెక్నాలజీ నిపుణుల లభ్యత అధికంగా ఉంటుంది. టాలెంట్ హాట్‌స్పాట్లుగా ఈ రెండు నగరాలు మారుతున్నాయి.

ఈ క్రమంలో కొత్త జీసీసీ కేంద్రాలను ఈ రెండు నగరాలు ఎక్కువగా ఆకర్షించగలగుతున్నట్లు రిపోర్ట్ తెలిపింది. టెక్నికల్ నాలెడ్జ్ గల మానవ వనరుల లభ్యత అధికంగా ఉండడం, బలమైన అంకుర సంస్థల వ్యవస్థ, అందుకు ప్రభుత్వ మద్దతు.. భారత్ వైపు ఆ సంస్థలు చూసేందుకు కీలకమైన అంశాలుగా తెలుస్తోంది. ఇన్ని సౌలభ్యాలు ఉన్నందునే బహుళ జాతి కంపెనీలు కొత్త జీసీసీలను భారత్‌లో అధికంగా స్థాపిస్తున్నాయని అంటున్నారు.జీసీసీలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి ఇటీవల హైదరాబాద్ కేంద్రం గా నాసామ్ జీసీసీ కాన్క్లేవ్-2022ను సైతం నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ చాలా అనుకూలంగా ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం విశేషం. ఇతర నగరాలతో పోల్చితే ఇక్కడున్న మౌలిక సదుపాయాలు అసమానమైనవిగా పేర్కొన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం నుంచైనా, నగరంలోని ఏదైనా ప్రధాన ప్రాంతాల నుంచైనా.. ఐటీ కారిడార్‌లోని గమ్యస్థానానికి గంటలోపు చేరుకో వచ్చు. దీనికితోడు నగరంలో 69 కిలోమీటర్ల మెట్రో రైలు కనెక్టివిటీ ఉన్నది. ఫ్లై ఓవర్ల నిర్మాణాల వల్ల ట్రాఫిక్ కు పెద్దగా ఇబ్బంది లేదు. ఇవన్నీ గమనించే పెద్ద పెద్ద సంస్థలు తమ జీసీసి ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకుంటున్నాయి. ఇక భద్రతపరంగా నగరంలో సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ కూడా ఉన్నది. ఇది ఐటీ కారిడార్‌లలో కంపెనీలకు భద్రత, ప్రత్యేకంగా మహిళల రక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ కోసం పనిచేస్తున్నది. పోలీసు శాఖ-ఐటీ పరిశ్రమల మధ్య దీన్ని ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులే జాతీయ, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షిస్తున్నాయిఅమెరికాకు చెందిన మెక్‌డొనాల్డ్స్ సంస్థ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ కేంద్రం (జీసీసీ) ఏర్పాటు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో పెట్టుబడుల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. జీసీసీ విభాగం చైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితోపాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండియా హెడ్ దేశాంత కైలా ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. 2000 మంది ఉద్యోగులతో మెక్‌డొనాల్డ్స్ ఇండియా సంస్థ గ్లోబల్ ఆఫీసును నెలకొల్పనుంది. ఈ కేంద్రాన్ని తమతమ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని పలు రాష్ట్రాలు పోటీపడినప్పటికీ. మెక్‌డొనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవటం గర్వంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొంటూ, ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమున్న ఉద్యోగులను నియమించుకు నేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. వర్సిటీని స్కిల్ జోన్‌గా ఉపయోగించుకొని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్‌లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్‌లెట్లలో ఉద్యోగాలు కల్పించాలని కోరారు.అమెరికాకు చెందిన ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ హెచ్‌సిఎ హెల్త్‌కేర్.. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఒక భారీ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ను ప్రారంభించింది. సత్వా నాలెడ్జ్ పార్క్‌లో 4,00,000 చదరపు అడుగుల స్థలాన్ని లీజుకు తీసుకున్న ఈ సంస్థ 2026 నాటికి 3,000 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ విస్తరణ హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ, లైఫ్ సైన్సెస్ జిసిసిలకు ఒక ముఖ్య కేంద్రంగా నిలబెడుతోంది. ఇప్పటికే యునైటెడ్ హెల్త్ గ్రూప్, నోవార్టిస్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. హెచ్ సి ఎ హెల్త్‌కేర్ రాకతో నగరం మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్ జీవశాస్త్ర రంగంలో తన ప్రాధాన్యతను మరింత బలపరుచుకుంటోందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. దేశంలోని తొలి హెల్త్‌కేర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హెచ్‌సిఎ హెల్త్ కేర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే హైదరాబాద్ ఐటీ, ఫార్మా రంగాల కేంద్రంగా గుర్తింపు పొందిందని, ఇప్పుడు ఆరోగ్యరంగంలో కూడా ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుంటోందని అన్నారు. హాస్పిటాలిటీ రంగంలో ప్రారంభించిన జీసీసీ తరువాత.. హెల్త్‌కేర్‌లో ఇలాంటిది మొదటిసారిగా హైదరాబాద్‌లో ఏర్పడటం గర్వకారణమని పేర్కొన్నారు.హెచ్ సి ఎ హెల్త్‌కేర్ వంటి అంతర్జాతీయ సంస్థ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని.. ఈ క్రమంలో సంస్థల సహకారాన్ని స్వాగతిస్తామని తెలిపారు. హైదరాబాద్ భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్య సేవల ప్రధాన కేంద్రంగా ఎదుగుతుందనే విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు.హైటెక్ సిటీలోని సత్వా నాలెడ్జ్ పార్క్‌లో ఏర్పాటైన ఈ కేంద్రం అమెరికా, యూకేలోని 192 ఆసుపత్రులు, 2500కిపైగా క్లినిక్స్‌కి సంబంధిత కార్యకలాపాలను నిర్వహించనుంది. సుమారు 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు అంతస్తుల భవనంలో ఏర్పాటు చేసిన ఈ జీసీసీపై రూ.650 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ వెల్లడిరచారు. . హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ మాట్లాడుతూ.. ఈ కేంద్రం ద్వారా ఆరోగ్య సేవలు మరింత విస్తృతం కావడంతో పాటు, నాణ్యత కూడా పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, లైఫ్‌సైన్సెస్ బోర్డు ఛైర్మన్ శక్తి నాగప్పన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.నూతన ఆవిష్కరణలకు ప్రపంచ గమ్య స్థానంగా హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిర పర్చుకుంటోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. హైటెక్ సిటీలోని సత్వ నాలెడ్జ పార్కులో ఎవర్‌నార్త్ ఆరోగ్య సేవల సంస్థ ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి గ్లోబల్ సామర్థ కేంద్రాన్ని(జిసిసి) ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. మొదటి దశలో ఎవర్ నార్త్ 1,000 మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ఆధునిక కేంద్రం హైదరాబాద్‌లోని నిపుణుల సామర్థ్యాన్ని వినియోగించుకుని ఆరోగ్యరంగంలో ఐటీ వినియోగాన్ని మరింత విస్తృతపరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బెంగళూరులోని సిగ్నా హెల్త్ సొల్యూషన్స్ సంస్థ, అంతర్జాతీయ ఆరోగ్య వ్యాపారానికి డేటా, అనలిటిక్స్, లాంటి సాంకేతిక సేవలను అందించే కేంద్రంగా ఎవర్ నార్త్ పనిచేస్తుందని ఆయన వివరించారు. సిగ్నా సంయుక్త భాగస్వామ్యం ద్వారా ఎవర్ నార్త్ 1.9 కోట్ల భారతీయులకు ఆరోగ్య సేవలను అందిస్తోంది. 75,000 మంది ఉద్యోగులు, 30కి పైగా దేశాల్లో 18.6 కోట్ల వినియోగదారులతో, ఆరోగ్య సేవల రంగంలో నూతన ఆవిష్కరణలకు, ఇంటెలిజెన్స్‌కు దోహదం చేస్తోందని శ్రీధర్ బాబు వెల్లడిరచారు. ఎవర్ నార్త్ జిసిసి కేంద్రం 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు నిర్వహించడం వల్ల పరోక్షంగా కూడా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిగ్నా గ్రూప్ ప్రధాన సమాచార అధికారి నోయెల్ ఎడర్, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న పెట్టుబడుల నిర్వహణ సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను(జీసీసీ) ఏర్పాటు చేస్తోంది. ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసినప్పుడు ఈ విషయం తెలియజేశారు. ఈ ఏడాది చివరికల్లా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ వెల్లడిరచింది. వచ్చే నాలుగేళ్లలో దాంట్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఇన్నోవేషన్ హబ్‌గా పని చేసే ఈ కేంద్రంలో.. కృత్రిమ మేధ, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ రంగాలకు చెందిన ఇంజనీర్లను సత్వరమే నియమించుకోవాలని యోచిస్తోంది. కాగా.. సీఎంను కలిసిన వాన్‌గార్డ్ ప్రతినిధుల బృందంలో ఆ సంస్థ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐవో, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేశ్ నటరాజన్ ఉన్నారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభ అందుబాటులో ఉందని.. ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం కూడా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహాయసహకారాలు కూడా బాగున్నాయని సలీం రాంజీ ప్రశంసించారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు. వాన్‌గార్డ్ సంస్థ హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు. జీసీసీ ఏర్పాటుకు.. ప్రభుత్వం తరఫున తగిన సహకారాన్ని అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు.ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, నిర్మాణ, ఆపరేషన్స్ (ఏఈసీ/ఓ) రంగానికి సేవలందిస్తున్న జర్మనీ కంపెనీ నెమెచెక్ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను (జీసీసీ) ఏర్పాటు చేసింది. ఆధునిక జీవనంలో బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో భవన సమాచార నిర్వహణ (బీఏఎం) వ్యవస్థ ప్రాధాన్యత పెరిగిందని, ఆయా సంస్థలకు తాము బీఏఎం సాఫ్ట్‌వేర్ అందిస్తామని నెమెచెక్ గ్రూప్ చీఫ్‌ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ పండిత తెలిపారుఅతిపెద్ద స్పోర్ట్స్ బెట్టింగ్, గేమింగ్ గ్రూపు అతిపెద్ద సంస్థల్లో ఒకటైన ఎంటైన్ సంస్థ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్(జీసీసీ)ని ప్రారంభించింది. 2 వేల సీటింగ్ కెపాసిటీతో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్‌కు సంబంధించి కార్యకలాపాలు సాగనున్నాయి. ఈ నూతన సెంటర్‌లో 3,400 మంది ప్రతిభ కలిగిన ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా 3,400 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని కంపెనీ ఎండీ అంథిల్ అన్భజగన్ చెప్పారు. తమ అంతర్జాతీయ కస్టమర్లకు అవసరమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, టెక్నాలజీ సేవల్లో 85 శాతం ఈ జీసీసీ నుంచే అందిస్తామన్నారు. ఎంటైన్ గ్రూప్ ఇప్పటి వరకు మన దేశం నుంచి ఐవీ పేరుతో కార్యకలాపాలు నిర్వహించింది. మారిన పరిస్థితులను దృష్టిలో ఉంచు కుని భారత అనుబంధ సంస్థ పేరును కూడా ఎంటైన్ ఇండియాగా మార్చినట్టు అన్భజగన్ చెప్పారు.

అమెరికాకు చెందిన టెక్నాలజీ సంస్థ మోడ్‌మెడ్ హైదరాబాద్‌లో తన తొలి గ్లోబల్ కెపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ప్రారంభించింది. మెడికల్ స్పెషాల్టీ సేవలను అన్నింటిని ఒక్కతాటిపైకి తేవడంలో భాగంగా 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను ప్రారంభించినట్లు కంపెనీ కో-ఫౌండర్, సీఈవో డానియల్ కేన్ తెలిపారు.జపాన్ కేంద్రంగా పనిచేసే ప్రముఖ బీమా కంపెనీ దైచీ లైఫ్ గ్రూప్ కూడా హైదరాబాద్ కు వచ్చింది. ఫ్రాన్స్‌కు చెందిన ఐటీ, కన్సల్టెన్సీ దిగ్గజం క్యాప్‌జెమినీ.. దైచీ లైఫ్ గ్రూప్ కోసం బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బీఓటీ) పద్ధతిలో జిసిసి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. దీనికి సంబంధించి రెండు సంస్థల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. అంతర్జాతీయంగా తన సేవల డిజిటల్ మార్పునకు ఈ జీసీసీ ఉపయోగపడుతుందని దైచీ లైఫ్ భావిస్తోంది. తన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, మౌలిక సదుపాయాలు, కృత్రిమ మేధ (ఏఐ), డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ సేవల విస్తృతికి ఈ జీసీసీ నుంచి పనిచేసే ఐటీ, వృత్తి నిపుణులు దోహదం చేస్తారని భావిస్తున్నట్టు దైచీ లైఫ్ తెలిపింది. దైచీ లైఫ్‌కు జపాన్ వెలుపల ఇదే తొలి కేంద్రం. ప్రారంభంలో ఈ జీసీసీ కేంద్రం సేవలు జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు మాత్రమే పరిమితం. మార్కెట్ అవకాశాలు, డిమాండ్‌ను బట్టి హైదరాబాద్ జీసీసీ సేవలను ఇతర దేశాలకు విస్తరిస్తామని దైచీ లైఫ్ తెలిపింది. జీసీసీల ద్వారా భిన్నమైన అంతర్గత సామర్థ్యాలు పెంచుకోవాలన్న లక్ష్యానికి క్యాప్‌జెమినీతో కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం దోహదం చేస్తుందని దైచీ లైఫ్ గ్రూప్ సీఈఓ, ప్రెసిడెంట్ టెట్సుయ కికుట ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నాలజీ, నవకల్పనల మేళవింపు ద్వారా ఖాతాదారులు ఆశించిన దానికంటే ఎక్కువ సంతృప్తిని ఈ జీసీసీ ద్వారా అందిస్తామని క్యాప్‌జెమినీ సీఈఓ ఐమాన్ ఇజ్జత్ తెలిపారు.ప్రపంచంలోని ప్రముఖ స్పోర్ట్స్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన డిఎజడ్ఎన్ హైదరాబాద్‌లో తన మొట్టమొదటి స్పోర్ట్స్ టెక్నాలజీ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. స్పోర్ట్స్ టెక్ రంగంలో ప్రపంచంలో అగ్రగామిగా సంస్థగా పేరొందిన డిఎజడ్ఎన్ దేశంలో తన మొదటి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను హైదరాబాద్‌లో ప్రారంభించడం విశేషం. సంస్థ ప్రతినిధులు సందీప్ టికూ, వీర్ దామరాజు, గోమతి శంకర్, ప్రవీణ్ మార్ల తదితరుల సమక్షంలో జీసీసీని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డిఎజడ్ఎన్ అతిపెద్ద గ్లోబల్ ఆపరేషన్స్ హబ్‌గా ఈ జీసీసీ మారనుంది. 2026 చివరి నాటికి సుమారు 3,000 మంది నిపుణులను నియమించనుంది.

రాబోయే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో.. హైదరాబాద్ కేంద్రంగా భారత్‌లో విస్తరణకు తొలిఅడుగు వేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "తెలంగాణలో ఇంజినీరింగ్, ఉత్పత్తి ఆవిష్కరణలను విస్తరించడం.. ఆధునాతన ఏఐ, రియల్‌టైమ్ ఎనలటిక్స్ ప్లాట్‌ఫారాలను నిర్మించడం.. నైపుణ్య, పరిశోధనల్లో ఉపాధి అవకాశాలను కల్పించడం.. విద్యాసంస్థలతో భాగస్వామ్యమవడం తదితర కార్యక్రమాల ద్వారా స్పోర్ట్స్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ జీసీసీ తోడ్పాటును అందిస్తుందన్నారు.

హైదరాబాద్ గ్లోబల్ సిటీ అని.. పరిశ్రమలు పెట్టే వారికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తోందని అన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకురావడంతో ఫార్మా హబ్‌గా మారిందన్నారు. హైదరాబాద్‌లో అనేక దిగ్గజ ఫార్మా కంపెనీలు ఉన్నాయన్నారు.

## మాదారంలో భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



తాండూర్ మండలంలోని మాదారం టౌన్షిప్ లో బుధవారం కార్తీకమాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయంలో వేద పండితులు ముద్దు అవధూత శర్మ వేద మంత్రోచ్ఛరనల మధ్య పూజలు నిర్వహించి నగర సంకీర్తన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భజనలు కీర్తనల మధ్య కోదండ రామాలయం భూలక్ష్మి శివాలయం శ్రీ వృక్ష వరసిద్ధి వినాయక స్వామి పోచమ్మ పెద్దమ్మతల్లి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి దీపారాధన చేశారు. కార్తీక మాసం చివరి వరకు ప్రతిరోజు నగర సంకీర్తన కొనసాగుతుందని భక్తులు తెలిపారు.

## నేడు భగినీ హస్త భోజనం

**-కార్తీక శుద్ధ విదియ నాడు సోదరి ఇంట్లో సోదరుడు భోజనం చేస్తారో వారికి నరలోక ప్రాప్తి, అపమృత్యు భయం ఉండదు**

**-సోదరీమణులకు భగినీ హస్త భోజన శుభాకాంక్షలు**

భగిని' అంటే...చెల్లెలైనా కావచ్చు., అక్క అయినా కావచ్చు. 'హస్తభోజనం' అంటే... చేతి భోజనము అని అర్థం. అంటే.. సోదరి చేతివంట సోదరుడు తినడం అన్నమాట. ఇందులో కొత్త విషయం ఏముందని మీరు అడగచ్చు. సాధారణంగా వివాహమైన చెల్లెలు, అక్క ఇంటిలో తల్లిదండ్రులుగానీ., అన్నదమ్ములుగానీ భోజనం చేయడానికి ఇష్టపడరు. కారణం తినకూడదని కాదు. ఆడపిల్ల ఋణం ఉంచుకోవడం పుట్టింటివారికి ఇష్టం ఉండదు. శుభసందర్భాలలో., శుభకార్యాలలో వచ్చి భుజించినా తప్పులేదు కానీ., ఊరికే వచ్చి తినడం మర్యాద కాదని మన సాంప్రదాయం. కానీ కార్తీక శుద్ధ విదియనాడు మాత్రం వివాహం అయిన సోదరి ఇంటిలో సోదరుడు భుజించితీరాలని శాస్త్రం నిర్ణయించింది. దీనికి ఓ కథ కూడాఉంది. ఆ కథ ఏమిటంటే.... సూర్యభగవానునకు సంధ్యాదేవి వలన కలిగిన సంతానంలో యముడు, యమున ఒకరు. 'యమునకు' అన్నయ్య 'యముడు' అంటే ఎంతో ఇష్టం. యమునకు కూడా అంతే. యముడు తన చెల్లెలును ప్రేమగా 'యమీ' అని పిలిచేవాడు. యమునకు వివాహం జరిగింది.అత్తవారింటికి కాపురానికి వెళ్లింది. ఒకరోజు యమునకు తన అన్నను చూడాలని కోరిక కలిగింది. తన ఇంటికి విందుకు రమ్మని యమధర్మరాజుకు వర్తమానం పంపింది. విందుకు వస్తానని యమధర్మరాజు యమునకు మాట ఇచ్చాడు.అ రోజు అన్నయ్యకు ఇష్టమైన పదార్థాలన్నీ చేసి అన్నయ్య రాకకోసం ఎదురుచూస్తూ కూర్చుంది యమున. ఎంతసేపయినా అన్నయ్య రాలేదు. ఈ రోజు పని వత్తిడి వల్ల రాలేకపోతున్నానని, 'కార్తీక శుద్ధ విదియ' నాడుతప్పకుండా విందుకు వస్తానని చెల్లెలికి వర్తమానం పంపాడు యమధర్మరాజు.యమున సంతోషించి ఆ రోజున కూడా తన అన్నయ్యకు ఇష్టమైన పదార్థాలన్నీ తయారుచేసింది. అన్నమాట ప్రకారం యమధర్మరాజు చెల్లెలు ఇంటికి విందుకు వచ్చాడు. యమున తన అన్నయ్య నుదుట పవిత్ర తిలకం దిద్ది, పూలమాల వేసి తను చేసిన పదార్థాలన్నీ అన్నకు కొసరి కొసరి వడ్డించి ప్రేమగా తినిపించింది. చెల్లెలు అనురాగానికి ముగ్ధుడైన యమధర్మరాజు ఏ వరం కావాలో కోరుకో" అని అడిగాడు. 'ప్రతి యేడు ఇదే కార్తీక శుద్ధ విదియ నాడు తన ఇంటికి విందుకురావాలనీ, అలాగే ప్రతి సోదరుడు ఈ రోజున తన సోదరి చేతి భోజనం భుజించాలనీ' వరం కోరుకుంది యమున. యమధర్మరాజు ఆ వరాన్ని యమునకు అనుగ్రహించాడు. అలాగే ఎవరైతే ఈనాడు సోదరి ఇంట్లో భోజనం చేస్తారో వారికి నరలోక ప్రాప్తి కాని , అపమృత్యు భయం కానీ ఉండకుండా చూడమని వరం అడగగా యముడు వరం ప్రసాదించాడు.అందుకే ఈ రోజున ప్రతి సోదరుడు వివాహం అయిన తన సోదరి చేతి భోజనం చేయాలని శాస్త్రం నియమం విధించింది. ఆ నియమం ఇప్పటికీ చాలా చోట్ల కొనసాగుతోంది. మహారాష్ట్రలో ఈ పండుగను 'భయ్యా-దుజ్' అని పిలుస్తారు.- నేపాల్ ప్రాంతంలో ఈ పండుగను 'భాయి-టికా' అని పిలుస్తారు.- పంజాబ్ ప్రాతంలో ఈ పండుగను 'టిక్కా' అని పిలుస్తారు.మరుసటిరోజున అన్న చెల్లెలిని భోజనానికి పిలవాలి. దీనిని 'సోదరి తృతీయ' అంటారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేత










**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పర్యాటకంపై ఆసక్తి పెంపొందించేందుకు గత నెల 19వ తేదీన జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్, ఉపోద్ఘాతం పోటీలను నిర్వహించారు.

ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటకం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రకృతి సౌందర్యం, జలపాతాలు, గిరిజన సంస్కృతి, చారిత్రక ప్రదేశాలు పర్యాటక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. విద్యార్థులు ఈ సంపదను తెలుసుకొని ప్రపంచానికి పరిచయం చేసే దిశగా ఆలోచించాలని తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, గైడ్ లింగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నాణ్యత తో చేపట్టాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






**అక్టోబర్ 22, 2025 నిర్మల్ప్రజాబలం ప్రతినిధి** నిర్మల్ గ్రామీణ మండలంలోని నాగ్నాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవన నమూనా మ్యాపులను పరిశీలించి, అవసరమైన సవరణలపై సూచనలు చేశారు.

భవన నిర్మాణం నాణ్యవంతంగా, సమయానికి పూర్తి కావాలని, సరిపడినంతమంది కూలీలను నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలన్నారు. భవనం చుట్టూ హద్దుల గుర్తులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఇందిరా మహిళా శక్తి భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు చేపట్టిన ప్రాధాన్యమైన కార్యక్రమమనికలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ పట్టణంలోని బంగాల్‌పేట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. నిరుపేద లబ్ధిదారుల తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ చందు జాదవ్, డీఈ తుకారం రాథోడ్, ఏఈఈ చందన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు ప్రభాకర్, రాజు, ఎంపీడీవో గజానన్, హౌసింగ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**అక్టోబర్ 22, 2025 నిర్మల్ప్రజాబలం ప్రతినిధి** బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకల్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నిక ప్రచారం కోసం చేసే ప్రతి పైసా లెక్కించాలి -వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్



హైదరాబాద్, అక్టోబర్ 22, 2025:జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అభ్యర్థులు ప్రచారం కోసం చేసే ప్రతి పైసాను లెక్కించి అభ్యర్థుల ఖాతాలో జమ చేయాలని వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ అధికారులకు సూచించారు.

బుధవారం ఉప ఎన్నిక వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసీసీ కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల కేంద్రం , సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

అభ్యర్థుల ప్రచార ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్ షోలతో పాటు మీడియాలో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ పై నిఘా ఉంచాలన్నారు. ర్యాలీలు, సభలు, రోడ్ షోలను రికార్డింగ్ చేయాలన్నారు. ఖర్చుల వివరాలను ఏరోజుకారోజు రికార్డుల్లో నమోదు చేయాలని ఎన్నికలలో పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల నమోదు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు తదితర అంశాలపై చర్చించారు.




వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ అధికారులకు సూచించారు.

ఎంసీసీ నోడల్ అధికారి నరసింహారెడ్డి, ఎంసీఎంసీ మెంబర్ సెక్రటరీ మామిండ్ల దశరథం, 24ఐ7 కంట్రోల్ రూమ్ ఓఎస్డి అనురాధ లు కేంద్రాల పనితీరును వ్యయ పరిశీలకులకు వివరించారు.

ఆకస్మిక తనిఖీలో వ్యయ పరిశీలకుల వెంట చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ పి. వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి తో వ్యయ పరిశీలకుల భేటీ

తనిఖీ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి తో వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో భేటీ అయ్యారు.

## హెగ్డే ఆసుపత్రిలో సంతానలేమిపై అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ సంతానలేమి సమస్యలతో బాధపడుతున్న జంటలకు హెగ్డే ఫెర్టిలిటీ హాస్పిటల్ చక్కటి పరిష్కారం అందిస్తుందని డాక్టర్ వందన హెగ్డే తెలిపారు. హైదరాబాద్ హెగ్డే హాస్పిటల్ ఫెర్టినిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఇన్ఫెక్టిలిటీ అంశంపై పేషెంట్లకు అవగాహన కల్పించారు. ఆధునిక జీవనశైలిలో మార్పుల కారణంగా సంతానాలు ఏమి సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని ఆమె తెలిపారు. సంతానం కలగకపోవడానికి కారణం కేవలం స్త్రీలు మాత్రమే కాదని పురుషులలో వీర్యకణాల సమస్య కారణము ఉండవచ్చని తెలిపారు. స్త్రీలలో పిసిఓడి లాంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు . ఇలాంటి సమస్యలకు వైద్యుల సలహాలు తీసుకుని పరీక్షలు చేయించుకుంటే సంతానోత్పత్తి కలుగుతుందని వందనా తెలిపారు.

## జీవీకే లో 200 మంది విద్యార్దులకు ఎంబిబిఎస్ పట్టాల ప్రదానం

హైదరాబాద్ జీవీకే ఎడ్యూటెక్ టెక్ సంస్థ డైరెక్టర్ డా.జి.విద్యా కుమార్ బ్రదర్స్ ఆధ్వర్యంలో విదేశాలలో ఎంబిబిఎస్ విద్యను పూర్తిచేసుకున్న 200 మంది విద్యార్థులకు పట్టా ప్రదానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్, మాజీ సెంట్రల్ యూనియన్ మినిస్టర్ డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాబరణం కృష్ణ మోహన్ రావ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటి స్పీకర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మెడికల్ సీట్లు పెంచి మెడికల్ విద్యను పేద ప్రజలకు అందిస్తున్నారని కొనియాడారు. ప్రైవేట్ లో మెడికల్ విద్యను అభ్యసించాలంటే చాలా ఖర్చుతో కూడుకుందని అలాంటి వారికోసం జీవీకే సంస్థ వారు యువతకు చేయూతను అందించే విధంగా ఎంబిబిఎస్ ను విదేశాలలో తక్కువ ఫీజులతో పూర్తి చేయించడం ఎంతో అభినందనీయమన్నారు. విదేశాలలోని వైద్య కళాశాలతో ఒప్పందం కుదుర్చుకొని 20 లక్షలలో పూర్తి చేయటం గొప్ప విషయమన్నారు. తెలంగాణ యువతను విద్య, వైద్యం వైపు నడిపిస్తున్న జీవీకే బ్రదర్స్ కు అభినందనలు తెలిపారు. విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించి రాష్ట్రానికి సేవలందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుయ్యబట్టారు. డాక్టర్ అయిన వారు మెరుగైన వైద్యం అందించే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ హితవు పలికారు.

## బాలానగర్ పోలీసు స్టేషన్ లో ఓపెన్ హౌస్

హైదరాబాద్ దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ,ప్రతి ఏటా అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం తో పాటు అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీసు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం బాలా నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బాలా నగర్ డిసిపి సురేష్ కుమార్ ప్రారంభించారు. దేశ రక్షణ,ప్రజల భద్రత కోసం అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటు?సమాజానికి పోలీసులు అందించే సేవలను విద్యార్థులకు వివరించారు పోలీసులు. బాలానగర్ డిసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ?నేరాల నియంత్రణలో పోలీసులు పాత్రను వివరించడమే కాకుండా,షీ టీమ్స్,సైబర్ క్రైమ్,ఆయుధ చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి,బాలానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది,వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ అంతస్థు పై నుంచి పడి కార్మికుడికి తీవ్ర గాయాలు

రాజేంద్రనగర్ తొమ్మిదవ అంతస్తు నుండి కారు మీద పడి ఓ కార్మికునికి తీవ్ర గాయాలు అయ్యాయి. అత్తాపూర్ లో ఘటన జరిగింది. పెద్ద శబ్దం రావడంతో అపార్ట్మెంట్ వాసులు బయటకు పరుగులు తీసారు. పార్క్ చేసిన కారు మీద కార్మికుడిని చూసి భయభ్రాంతులను గురైయారు. అతడినిహుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా వుందని సమాచారం. కార్మికుడు ఫాల్ సీలింగ్ పనులు చేసే సాహేల్ గా గుర్తించారు. 9దోవ అంతస్తులో ఫాల్ సీలింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరిలో వైద్య సేవలపై సమీక్షా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 22:**తెలంగాణ రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ డైరెక్టర్ డా. బి. రవీందర్ నాయక్ మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి, జిల్లా ప్రోగ్రాం అధికారులు మరియు సెక్షన్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న టీబీ, ఎన్‌సీడీ, ఇమ్యూనైజేషన్, ఫ్యామిలీ ప్లానింగ్, ఆసుపత్రుల నిర్వహణ వంటి అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై వివరణాత్మక సమీక్ష నిర్వహించి, భవిష్యత్ కార్యచరణ ప్రణాళికలపై సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి, ప్రోగ్రాం అధికారులు డా. మల్లీశ్వరి, డా. చంద్రకళ, డా. శ్రీదేవి, డా. సత్యవతి, డా. కౌశిక్, డా. వినోద్, శ్రీమతి వసంత కుమారి, అలాగే కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ వెంకటకృష్ణ సేవలు చిరస్మరణీయం

## వెంకటకృష్ణ సంతాపంలో టి.జె.ఎఫ్ నేతలు




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం జర్నలిస్ట్ వెంకటకృష్ణారావు సేవలు చిరస్మరణీయమని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం జర్నలిస్టులకు తీరని లోటని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు అన్నారు స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వెంకటకృష్ణ రావు గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతికి సంతాప సభను ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన సంతాపసభ నిర్వహించారు ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు లు మాట్లాడుతూ వెంకటకృష్ణ తన పాత్రికేయ జీవితంలో నిజాయితీ నిబద్ధతతో సేవలందించారని, యూనియన్ బలోపేతానికి ఆయన పోరాటపటిమ, ఆయన చేసిన సేవలను కొనియాడారు. యూనియన్ చేపట్టిన ప్రతి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యూనియన్ బలోపేతం కోసం జర్నలిస్టుల ఆకాంక్షను పెంపొందించేందుకు ముందుండి పోరాడిన జర్నలిస్టు వెంకటకృష్ణ అని కొనియాడారు ఆరోగ్యం పట్ల ప్రతి జర్నలిస్ట్ జాగ్రత్తగా ఉండాలని,తమ కుటుంబం, పిల్లల చదువులపై తగిన దృష్టి సారించాలని పేర్కొన్నారు. తొలుత వెంకటకృష్ణ చిత్ర పటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# జూబ్లీహిల్స్ఉపఎన్నికల ప్రచారంలో మర్పల్లి

## బిఆర్ఎస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 22( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా :** వికారాబాద్ బి ఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తో కలసి మర్పల్లి మండల్ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి జూబ్లీహిల్స్ వెంగల్ రావు నగర్ లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు ఇందులోభాగంగా వెంగళరావునగర్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వెంగళరావు నగర్ ఇన్చార్జి వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మరియు సీనియర్ నాయకులు స్థానికులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు

# పెన్షనర్ల జీవించే హక్కుకు రక్షణ కల్పించండి.!

## రిటైర్డ్ ఉద్యోగుల కొవ్వొత్తుల నివాళి ప్రదర్శన

**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం రిటైర్డ్ ఉద్యోగులు కూడా పౌరులే అని వారికి రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కు ఉన్నదని కానీ కొందరు రిటైర్డ్ఉద్యోగులు తమ ఆర్థిక ప్రయోజనాలు అందకపోవటంతో బలవన్మరణం పాలవుతున్నారని వందలాది పెన్షనర్లు తమ ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మంలో కొవ్వొత్తులతో నివాళుల ప్రదర్శన నిర్వహించారు తమకు జీవించే హక్కు కావాలని ఉద్యోగ విరమణ చెంది 20 నెలలు కావస్తున్న తమకు రావలసిన ఆర్థిక బకాయిలు









ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ సమస్యలతో కొందరు బలవన్మరణం పాలవుతున్నారని ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని న్యాయంగా రావలసిన ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారంగా ఏర్పడి తమ డిమాండ్లను ప్రదర్శించారు నెహ్రూ నగర్ లోని పెన్షనర్స్ భవన్ నుండి జిల్లా పరిషత్ సమీపానగల అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన ప్రదర్శనలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య పాల్గొని అనంతరం వారి నిర్దేశించి మాట్లాడుతూ 2024 మార్చి తదుపరి ఉద్యోగ విరమణ చేసిన కమిషనర్లకు ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వకపోవడంతో కుటుంబ సమస్యలతో బలవన్మరణం చెందారని వారి మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో 30 సంవత్సరములకు పైగా సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన వారికి న్యాయంగా రావలసిన జిపిఎఫ్ గ్రాచుటీ కమ్యూటేషన్ సరెండర్ లీవ్ జీవిత బీమా తదితర ఆర్థిక బకాయిలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వారిని తీవ్ర ఆర్థిక ఇబద్దులకు గురి చేస్తున్నందున జిల్లా మంత్రివర్యులు జోక్యం చేసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు తీర్పు మేరకు రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేసి మరిన్ని బలవన్మరణాలకు తావు లేకుండా మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకొని వారిని రక్షించాలని వారికి జీవించే హక్కును కాపాడాలని కోరారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణయ్య ఎం సుబ్బయ్య జిల్లా నాయకులు టీ జనార్ధన్ ఎస్ పూర్ణచంద్రరావు కాజా మొయినుద్దీన్ రాయల వెంకటనారాయణ యు వెంకటేశ్వర్లు సాంబశివరావు డి కె శర్మ రాజారావు చావగాని బాబు హనుమంతరావు గురవయ్య భాస్కర్ రెడ్డి బాబురావు పనిరాజ్ కుమార్ మురళి వెంకటేశ్వర్లు శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఈనెల 26 న సింగరేణి మెగా జాబ్ మేళా

## మందమర్రి ఏరియా జి.ఎం ఎన్ రాధాకృష్ణ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 22:**మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఏఎంసి క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఈనెల 26 న ఉదయం 8.30 గంటలకు బెల్లంపల్లిలోని ఏ.ఎం.సీ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి సంస్థ, నోబల్ ఎంపవరమెంట్, వారిచే సంయుక్తంగా మెగా జాబ్ మేళా%-%2025 ను నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు, మందమర్రి,బెల్లంపల్లి, పరిసర ప్రాంతాలలోని సుమారు 7000 మంది నిరుద్యోగ యువత రానున్నట్టు వారు సూచన ప్రాయంగా తెలియచేశారు, ఈమెగా జాబ్ మేళాకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు, ఈ జాబ్ మేళాలో దాదాపు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. దాదాపు 7,000 మంది నిరుద్యోగ యువత ప్రయోజనం పొందే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు, ముఖ్యంగా మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్, ఐటి, నాన్ ఐటి, డిజిటల్ మార్కెటింగ్, మరియు సర్వీస్ సెంటర్లకు చెందిన ప్రముఖ సంస్థలు నియమాకాలు చేపట్టనున్నట్లు, సాధ్యమైనంతవరకు అదే రోజు నియామక పత్రాలు అందే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు వారు అన్నారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి కే పరిమితం కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లో ముందుంటుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి సహకారంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఉద్యోగాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా వారి సొంత ప్రాంతంలోనే వివిధ రంగాల ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు పొందేలా ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీని ద్వారా స్థానిక యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుందని ఆశిస్తున్నట్లు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, గోగర్ల శోభన్ బాబు నోబెల్ ఎంపవర్మెంట్ స్టేట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం ప్రారంభం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం)**, దక్షిణా కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదేశాల మేరకు తేదీ: 22/10/2025(బుధవారం) నుండి తేదీ: 20/11/2025(గురువారం) వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. రాజన్న దేవాలయంలో సేవాసమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు.

కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతిరోజు సాయంత్రం 6:00 నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినిల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.



# ధర్మపురికి డిగ్రీ కాలేజీ మంజూరు


హైదరాబాద్ అక్టోబర్.22 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ధర్మపురికి డిగ్రీ కాలేజ్ ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమ నియోజక వర్గానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయడం పట్ల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హర్షం ప్రకటించారు. డిగ్రీ కళాశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆదేశాలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి విజయ్ కుమార్ పిఆర్వో అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో డోర్ టు డోర్ ప్రచారం లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్22 (ప్రజాబలం)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని 124 125 బూత్ లలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖైరతాబాద్ కార్పోరేటర్ విజయ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చగల శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీ కే ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తించి చేతి గుర్తు కు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు

## నీటి రిజర్వాయర్ కట్టమని బి.ఆర్.ఎస్ డిమాండ్









**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 అక్టోబరు 2025**భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మణికొండ మునిసిపాలిటీ నెక్నంపూర్ పరిధిలోని గోల్కొండ హిల్స్ కాలనీ, గోల్డెన్ వ్యూ కాలనీ ప్రాంత స్థానిక నివాసుల అభ్యర్థన మేరకు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిశీలనకు గాను బుధవారం రోజున కలసి కట్టుగా వెళ్లడం జరిగినది. వాస్తవానికి హెచ్.ఎం.డీ.ఏ అప్రూవ్డ్ లేఅవుట్ ద్వారా వెలసిన గోల్కొండ హిల్స్ కాలనీ వాస్తవ్యులు గత కొన్ని సంవత్సరాలుగా మంచి నీటి ఎద్దడితో బాధపడుతూ పలు మార్లు జలమండలి అధికారులను కలవడం జరిగినది. కొండ ప్రాంతమైన ఈ కాలనీకి ఎత్తైన ప్రదేశములో నీటి రిజర్వాయర్ కట్టమని గోల్కొండ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గత జూలై నెలలో వ్రాత పూర్వక ప్రతినీ ఇవ్వడం ద్వారా విన్నవించు కోవడం జరిగినది. ఎత్తైన ఈ ప్రదేశంలో రిజర్వాయర్ కట్టిన యెడల చుట్టూ ప్రక్కల రెండు మూడు కిలోమీటర్ల వరకు గురుత్వాకర్షణ శక్తి ద్వారా నీటి సరఫరా చేయడానికి వీలవుతుందని ప్రజ్ఞా వంతులు వారి అభిప్రాయాన్ని తెలియ పరచారు. ఎంతో విలువైన స్థలం ఆది కూడా ఎత్తైన ప్రదేశములో ఉన్నదని, అన్నీ అనుకూల విషయాలపై స్థానికులు ఏకాభిప్రాయ తీర్మానం జత చేసి అభ్యర్థన గావించినను నీటి రిజర్వాయర్ కట్టడానికి పూనుకోవడం లేదని అందుకు చిత్త శుద్ధి లేని అధికారులు గమ్మున ఉండడం చిత్రాతి విచిత్రమని పర్యవసానముగా స్థానికులు నీటి ఎద్దడికి గురవు తున్నారనీ వాపోయారు. ఆ ప్రక్కనే ఉన్న మరియొక హెచ్.ఎం.డీ.ఏ అప్రూవ్డ్ లేఅవుట్ ద్వారా వెలసిన గోల్డెన్ వ్యూ కాలనీలో మురుగు నీరు పోవటానికి సరియైన వ్యవస్త లేదని, ఎగుడు దిగుడు రహదారులతో ఇబ్బందుల పాలవుతున్నామని, పారిశుద్ధ్యం అసలు మచ్చుకు కూడా లేనే లేదని, వీధి దీపాలు లేనందువలన ఇక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియ జేసినారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి తగిన విధంగా పనులను చేపట్టాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## మాగంటి సునీత గెలుపు తథ్యం









**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 అక్టోబరు 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ జూబిలీహిల్స్ ఉప ఎన్నికల అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరకు షేక్పేట డివిజన్ బూత్ 24 లో స్థానిక నాయకులు జిషాన్, జమీల్, రమేష్, సంపత్, శ్రీకాంత్ లతో పాటు మణికొండ మున్సిపాలిటీ నాయకులు సంగం శ్రీకాంత్, భాను చందర్, అశోక్ తిరుపతి, బిందు, అనూష, అంజలి, 26 లో ఆరీఫ్ మొహమ్మద్, సుమనళిని, రేఖ, దేవి ప్రీయ 29 లో స్థానికులు రాములు, కృష్ణా, యాదగిరిలతో పాటు సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, వెంకటేశ్, శ్రీనివాస్ 30 లో ఆర్.పరమేశ్వర్, జె.అశోక్ కుమార, మూర్తి, యాదగిరి, బొడ్డు శ్రీధర్ తది తరులు పాల్గొన్నారనీ ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియజేశారు.

## రాజన్న సన్నిధిలో బండి సంజయ్ సతీమణి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజున కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణమండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. బండి సంజయ్ కుమార్ సతీమణికి ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామి, అమ్మ వార్ల వస్త్రాలు, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిడిపి శ్రేణులు



**ఖమ్మం ప్రతినిధి అక్టోబరు 22 (ప్రజాబలం)**తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు కొండ బాల కరుణాకర్ సోదరుడైన కొండ బాల శ్యామ్ కిషోర్ ఇటీవల మరణించడం జరిగింది వారి కర్మకాండలకు వారి స్వగృహమైన తిరుమలాయపాలెం గ్రామానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు గుత్తా సీతయ్య వద్దె%శీ% విజయ్ చందూరిరాజరాజేశ్వరి తదితరులు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు

## అమరవీరుల త్యాగం స్ఫూర్తిదాయకం: బాలానగర్ పోలీస్ ఓపెన్‌హౌస్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన



**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 22:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన 'ఓపెన్‌హౌస్' కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోలీసుల విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలను పరిశీలించడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన పొందారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, విధి నిర్వహణలో వారు ఉపయోగించే ఆయుధాలు, పరికరాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ (ఐపీఎస్), ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఇటీవల నిజామాబాద్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్‌లో భాగంగా డీసీపీ సురేష్ కుమార్ స్వయంగా విద్యార్థులకు పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆయుధాలను పరిశీలించడంతో పాటు, వాటిని ఏ విధంగా, ఏ సందర్భంలో పోలీసులు వినియోగిస్తారో వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆయుధాల గురించి తెలుసుకుని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

పోలీసుల విధి నిర్వహణలో కష్టాన్ని, శ్రమను అర్థం చేసుకుని వారి నుంచి స్ఫూర్తిని పొందాలని డీసీపీ సురేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సమాజ భద్రత, దేశ రక్షణకు అమరులైన పోలీసుల త్యాగాలను వారోత్సవాల్లో భాగంగా స్మరించుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, బ్రైట్ కాన్సెప్ట్, హెచ్‌ఏఎల్ సెకండరీ, నావజ్యోతి, సదశివా, శ్రీ సాయి విద్యానికేతన్, విజన్ మోడల్ హై స్కూల్, సెయింట్ ఇజాక్ అడ్వంట్ స్కూల్ విద్యార్థులు సుమారు 1000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ రకాల ఆధునిక ఆయుధాలు, ఆయుధ పరికరములు, కమ్యూనికేషన్ పరికరములు, వాటి పనితీరుకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, ఐటీ సెల్, క్లూస్ టీం, ట్రాఫిక్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సి.ఎం.ఆర్.లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 22 :** 2024-25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్.డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్య,జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు,రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2024-25 సంవత్సరం ఖరీఫ్,రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్.డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల నిర్వాహకుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసుకుని 2025- 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొరకు బ్యాంక్ గ్యారంటీలు, ఒప్పందాలు సమర్పించాలని తెలిపారు.లక్ష్యాలు పూర్తి చేయని డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# మా భూముల మాకే కావాలి

## దేవుని పేరుతో జీవనోపాధి భూములు లాక్కోవడం అన్యాయం
## ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరి మార్చుకోవాలి
## బలవంతంగా భూములు లాక్కుంటే మాకు సావే చరణ్యం
## విలేకరుల సమావేశంలో ఖమ్మం 15వ డివిజన్ అల్లిపురం దళిత రైతుల ఆవేదన




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం మా భూములు మాకే కావాలని, జీవనోపాధితో పాటు పిల్లల చదువుకు ఉపయోగపడుతున్న భూములను దేవుని ఆలయం పేరుతో బలవంతంగా లాక్కోవటం సరైంది కాదని ఖమ్మం అర్బన్, దంసలాపురం రెవిన్యూ, 15వ డివిజన్ అల్లిపురంకు చెందిన దళిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళితులు మాట్లాడుతూ ఖమ్మం అర్బన్ ధంసలాపురం రెవెన్యూ అల్లిపురం 15వ డివిజన్లోని సర్వే నెంబర్ 408 లో 15 ఎకరాల భూమిని వారసత్వంగా 12 మంది దళిత రైతులు సాగు చేసుకుంటున్నామన్నారు. పేద, అణగారిన దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గత 60 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు భూములను కేటాయించిందని, వారసత్వంగా వస్తున్న ఆ భూములకు పట్టా, పాస్ పుస్తకాలు కూడా ప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు. అట్టి భూమి తప్ప మాకు వేరే భూమి లేదన్నారు. వారసత్వంగా ఆ భూములను సాగు చేసుకుంటూ



జీవనోపాధితో పాటు పిల్లలను చదివించుకుంటున్నామని అన్నారు. తిరుమల తిరుపతి దేవాలయం పేరుతో సాగు చేసుకుంటున్న మా భూములను స్థానిక ప్రజా ప్రతినిధులు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరిని మార్చుకొని దళితుల అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. సాగు చేసుకుంటున్న మా భూములను బలవంతంగా లాక్కుంటే మాకు సావే చరణ్యం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో గద్దల రాంబాబు గద్దల వెంకటరమణ కొండ అమేల్యమ్మ బర్ల రవి బర్ల ఫ్రాన్సిస్ జొన్నలగడ్డ లలిత ఆమడాల రోజమ్మ బర్ల కోటేష్ షేక్ మీరాబి మద్దె పుల్లమ్మ పి లలితమ్మ గొర్రెముచ్చు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 :** జిల్లాలో నవంబర్ 1వ తేదీ నుండి పత్తి కొనుగోలు చేపట్టనున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,మంచిర్యాల మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం లతో కలిసి సి. సి.ఐ.అధికారులు, జిన్నింగ్ మిల్లుల నిర్వహకులతో పత్తి కొనుగోలు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధరతో లబ్ధి పొందాలని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో కనీస మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని,పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, నాణ్యతలేని/రంగు మారిన/వర్షానికి తడిసిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని,రైతులు విక్రయించేందుకు విడి పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డులో వేలిముద్ర, కంటి స్కాన్, మొబైల్ నెంబర్ అనుసంధానం నవీకరణ చేసుకోవాలని తెలిపారు.ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని,ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ డేటా ప్రకారం ధ్రువీకరణ చేయాలని, పత్తిలో తేమ శాతం, కనీస మద్దతు ధర, నిబంధనలు తెలిసేలా గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఇతర రాష్ట్రాల నుండి పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సి.సి.ఐ. కేంద్రాలలో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని,దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోకి అనుమతించకూడదని తెలిపారు.రెవెన్యూ అధికారి,మండల వ్యవసాయ అధికారి, పోలీస్ అధికారులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 :** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు,వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.10వ తరగతి విద్యార్థినులకు ఫిజిక్స్ సబ్జెక్టులో పలు అంశాలను బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.తహసిల్దార్ శ్రీనివాస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు.అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని,మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పురోగతిని పరిశీలించి రికార్డులను సరి చూసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని,ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మధ్యాహ్న భోజనం నాణ్యత, నిత్యవసర సరుకులు నిల్వ చేసే గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.వంట సమయంలో పారిశుధ్య నిబంధనలు పాటించాలని,తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మర్పల్లి మండల మాజీ జడ్పీటీసీ మధుకర్ ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధిఅక్టోబర్ 22(ప్రజాబలం )**వికారాబాద్ డిస్టిక్ :మర్పల్లి,మండలలో కేంద్రంలో పొట్టి శ్రీకాంత్ మరణించడం జరిగింది

ఇట్టి విషయం తెలుసుకున్న మర్పల్లి మండల మాజీ జడ్పీటీసీ మధుకర్,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారుఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రమేష్ మిత్ర ,మాజీ ఉప సర్పంచ్ రాజు, దేవదాస్, నవీన్, పబ్బే సుధాకర్, నాగేష్, ప్రేమ్ కుమార్, శేఖర్,రవి సీను, తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం.
## వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం.
## అమరుల త్యాగఫలం వలననే మనం ఈరోజు స్వేచ్ఛ, స్వాతంత్రంగా జీవిస్తున్నాం. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు అని రూరల్ ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. మరియు ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఏ ఎస్ ఐ మజీద్, బాపురెడ్డి, హెడ్ కానిస్టేబుల్, రిసెప్షన్ కానిస్టేబుల్, శంకర్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, అసిస్టెంట్ రైటర్ లహరి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకై చలో రాజ్ భవన్ ముట్టడి.

## సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం), తేదీ: 23/10/2025** గురువారం రోజున తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు హైదరాబాదులోని రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి బీసీలంతా తరలివచ్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రిజర్వేషన్లు అమలు అయ్యే దిశగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. కనుక రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని బీసీలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మొగలి కరుణాకర్, పార్వతి మహేష్, నూనె మల్లేశం, నక్క కొమురయ్య, వాసం మల్లేశం, శీలం శ్రీనివాస్, బందారి గవాస్కర్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## స్వల్పకాలిక నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించేందుకు సంస్థల నుండి ప్రతిపాదనల స్వీకరణ

### జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 22 :** జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ,పార్సి,సిక్కు, జైన)యువకులకు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రొఫెషనల్, ఐ.టి.రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధమైన ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించబడుతుందని, ఇందు కొరకు ఆయా సంస్థల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవలసి ఉంటుందని తెలిపారు. సంస్థ రిజిస్ట్రేషన్/ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ వివరాలు,చిరునామా, సంప్రదింపు నెంబర్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికెట్ (తప్పనిసరి), గత 3 ఆర్థిక సంవత్సరాల ఆదాయ పన్ను రిటర్న్స్,ఆడిట్ నివేదికలు,గత 3 సంవత్సరాలలో అందించిన నైపుణ్య శిక్షణ ప్రదర్శన,కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు/సంబంధిత ప్రభుత్వ(రాష్ట్ర/ కేంద్ర) సంస్థల ద్వారా జారీ చేయబడిన వర్క్ ఆర్డర్లు,తృతీయ పక్ష అంచనా నివేదిక-సంస్థ అందించిన శిక్షణ నాణ్యత పై ధ్రువీకరణ, సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు -ఫోటోలు,గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు/ బ్యాంకు స్టేట్మెంట్లు (తప్పనిసరి),జిల్లాలో ఉన్న శిక్షణ కేంద్రాల వివరాలు,పనిచేస్తున్న సిబ్బంది అర్హతల జాబితా వివరాలతో శిక్షణ సంస్థలు తమ ప్రతిపాదనలను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్-5 లోని జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ కార్యాలయంలో నవంబర్ 6వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.

## వేములవాడలో విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, ట్రాఫిక్ రూల్స్ పై ఓపెన్ హౌస్.

### విద్యార్థులు సమాజంలో బాధ్యత గల పౌరులుగా మారేందుకు పునాది. సిఐ వీరప్రసాద్.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆర్ఎస్ఐ రాజు మరియు పోలీస్ సిబ్బందితో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీస్ శాఖ యొక్క పనితీరు మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పోలీస్ సిబ్బంది పెట్టుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శించి, పోలీసుల విధులు మరియు వారి బాధ్యతలపై అవగాహన పొందారు. అలాగే ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత మరియు వాటిని పాటించే అవసరాన్ని వివరించే ప్రదర్శనలు మరియు చర్చలు నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో చిన్ననాటి నుండే పౌర బాధ్యత భావం మరియు భద్రత పైన అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది. విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఎంత ఉత్సాహంగా పాల్గొని, తమకు కలిగిన సందేహాలను అడిగి, అధికారుల నుంచి సమాధానాలు పొంది సంతృప్తి చెందారు.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసులు మరియు ప్రజల మధ్య నమ్మకం పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. భవిష్యత్ తరాలకి బాధ్యతగల పౌరులుగా మారేందుకు ఇవి బలమైన పునాది అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ రాజు, వేములవాడ పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బేతిగల్ టు కరీంనగర్ నూతన బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్

- 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నెరవేరిన వేళ గ్రామస్తుల్లో ఆనందం.
- గ్రామాల అనుసంధానికి కాంగ్రెస్ పార్టీ మరింత కృషి.
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- ఘన స్వాగతం పలికిన బేతిగల్ గ్రామస్థులు.





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 22**నూతన బస్సు సౌకర్యం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా స్కూల్స్,కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు హుజురాబాద్ డిపో పరిధిలో జమ్మికుంట నుండి వయా బేతిగల్,కేశవపట్నం మీదుగా కరీంనగర్ వరకు నూతన బస్ సర్వీసును గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంభించారు.30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న బస్ సర్వీసు ప్రణవ్ ప్రారంభించడానికి రావడంతో గ్రామస్థులు బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ బస్ కోసం బేతిగల్ గ్రామ ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ ఈ రోజు నిజమయ్యిందని,ప్రతీ రోజు రెండుసార్లు సర్వీసు నడుస్తుందని దీన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం స్వయంగా బస్ టికెట్ తీసుకొని కొంతదూరం ప్రయాణించారు. జమ్మికుంట నుండి కరీంనగర్ వయా బెతిగల్ మీదుగా వెళ్ళే ఈ కొత్త బస్సు వారి ప్రయాణ సమయాన్ని తగ్గించి,భద్రతను పెంచుతుందని,మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనీ,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.ఏళ్లుగా ఈ రూట్ లో బస్ సౌకర్యం కల్పించాలని ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోక్షం లభించడం ఆనందంగా ఉందని దీనికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ ఒక్కక్కటి పూర్తి చేస్తామని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

వీణవంక మండల పరిధిలోని బేతీగల్,వల్భాపూర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్..బేతిగల్ గ్రామంలో 4,వల్భాపూర్ గ్రామంలో 3 చెక్కులను 3,15,000/- రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేసిన అనంతరం వెంటనే చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు..

## ఆదివాసీ గిరిజన సంఘాల భారీ ర్యాలీ

## కొమరం భీమ్ దాదా విగ్రహావిష్కరణ

## ఆకట్టుకున్న కొమ్ము నృత్యం వేషదారణ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం కొమరం భీమ్ జయంతోత్సవాల సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఖమ్మంలో బుధవారం జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుండి లకారం ట్యాంక్‌బండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు అనంతరం లకారం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన కొమరం భీమ్ దాదా విగ్రహాన్ని జెఏసి ఛైర్మన్ 9 తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ ఆవిష్కరించారు తొలుత అంబేద్కర్ సెంటర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రారంభమైన ర్యాలీ పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్, మమత రోడ్ మీదుగా లకారం ట్యాంక్‌బండ్ వరకు సాగింది. ప్రదర్శన అగ్రభాగంలో ఆదివాసీ సంఘాల నేతలు ఉన్నారు. ఈ సందర్భగా ఆదివాసీల కొమ్ము నృత్యం, గిరిజనుల వేషదారణ అందరినీ ఆకట్టుకుంది. ట్యాంక్ బంద్ వద్ద ఏర్పాటు చేసిన కొమరం భీమ్ దాదా విగ్రహాన్ని జెఏసి ఛైర్మన్ రామకృష్ణ, 9 తెగల సమన్వయ కర్త ఆవిష్కరించారు. అనంతరం పక్కనే ఉన్న ఎన్‌టిఆర్ పార్కులో వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణతో పాటు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్‌కుమార్, ఏఇడబ్ల్యుసిఏ ప్రధాన కార్యదర్శి పొడుగు సమ్మయ్య తదితరులు మాట్లాడారు ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేశారు. కోర్టులపై నమ్మకం ఉందని, త్వరలోనే తమకనుగుణంగా తీర్పు వస్తుందని అభిప్రాయపడ్డారు ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకూ తమ పోరాటం ఆగదని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగులు విద్యార్థులు మహిళా సంఘం నాయకులు భారీగా పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక వ్యాపారం పై ఉక్కు పాదం వేస్తాం

### వారు ఎంతటి వారైనా సహించేది లేదు

### అక్రమ వ్యాపారాన్ని అడ్డు కట్టడమే తమ ఉద్దేశం

### పుల్కల్ తహసిల్దార్ వంశీకృష్ణ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండలంలో పలు గిరిజన ప్రాంతాల్లో, ప్రభుత్వ భూముల నుండి రాత్రి పగలు తేడా లేకుండా, కొందరు దళారులు, భారీ ఎత్తున ఇసుక రవాణా తరలిస్తున్నట్లు, అట్టి విషయాన్ని స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మాట్లాడుతూ, వారూ ఎంతటి వారైనా ప్రభుత్వ భూముల నుంచి, అక్రమంగా ఇసుక రవాణా చేస్తే, వారూ ఎంతటి వారైనా సహించేది లేదని, పుల్కల్ మండల పరిధిలోని, ఇ సూజిపేట,కోడూరు, మిన్పూరు, లక్ష్మీ సాగర్ తాండ గ్రామాలలో, వందలు ఎకరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ, అట్టి భూముల్లోంచి కొందరు దళారులు, కలిసి రాత్రి పగలు తేడా లేకుండా, ప్రభుత్వ భూముల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ, అధిక లాభాలు పొందుతున్నారు, అట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది, ఒక్కో ట్రాక్టర్ కు 6, వేల నుంచి 8 వేల వరకు, ఇతర గ్రామీణ ప్రజలకు ఇసుకను విక్రయించి, అధిక లాభాలు పొందుతున్నారు, కావున ఇప్పటికైనా దళారులు అట్టి ఇసుక వ్యాపారాన్ని నిలిపివేయాలని, లేని యెడల అట్టి అక్రమ ఇసుక వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారిపై కేసులను నమోదు చేసి, వారి యొక్క వాహనాలు స్వాధీనం చేసుకుంటామని పుల్కల్ తహసిల్దార్ వంశీకృష్ణ అన్నారు, ఇప్పటికైనా తమ అక్రమ ఇసుక రవాణా వ్యాపారాన్ని నిలిపివేసి, భూగర్భ జలాలను పెంచే విధంగా ప్రయత్నించాలన్నారు, లేనియెడల తమ మండలంలో ఉన్న ఫారెస్ట్ లో, అనుమతులు లేకుండా, అక్రమంగా ఇసుకను తరలిస్తే, వారిపై చర్యలతో పాటు, కేసులు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేసి జోగిపేట పట్టణంలో ఉన్న, సబ్ కోర్టులో అట్టి వాహనాలను అప్పగించి, వాహనదారుల యజమానులపై కేసులు నమోదు చేస్తామని, పుల్కల్ తహసిల్దార్ వంశీకృష్ణ అన్నారు......

## ఆందోల్ మండల స్థాయి నూతన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ గా వేయడం

### జరిగింద వర్కింగ్ జర్నలిస్టు ముఖ్య ఉద్దేశం





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ నియోజకవర్గంలోని ఆందోల్ మండల స్థాయి నూతన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వేయడం జరిగింది, వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ముఖ్య ఉద్దేశం, ఒక సమిష్టి సమస్త తరచుగా ట్రేడ్ యూనియన్, ఇది జర్నలిస్టులో ప్రయోజనాలను సూచిస్తుంది, అందుకుగాను యూనియన్ కు నామకరణం చేయడం జరిగింది, ఈరోజు బుధవారం జోగిపేటలో జ్యోతి నాతో స్వామి ఆలయ ఆవరణలో, ఈ నూతన కమిటీ నియమించడం జరిగింది, ఈ కమిటీలో

1) అధ్యక్షులు అజ్జిగల్ల నరసింహులు ( నరసన్న ముచ్చట్లు)2) ఉపాధ్యక్షుడు జిల్లా భాగయ్య,( సిరి న్యూస్)3) ప్రధాన కార్యదర్శి ఎం బుచ్చయ్య,( రిపబ్లిక్ న్యూస్)4) కోశాధికారి జోగ్యాల రాజు,( పిడికిలి పత్రిక )5) సలహాదారులు పవన్ సింగ్,సంగమేశ్వర్, అర్జున్, కమిటీ సభ్యులు, ఎండి మక్షుద్, సత్యం, నర్సింలు, నాగరాజు, నాగేష్, రాజు, మహేష్, సుకుమార్, పోచయ్య, కమిటీ ఆధ్వర్యంలో వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com